www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -149 శనివారం 12 సెప్టెంబర్ 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## అనలాగ్ పన్నీర్‌పై నిషేధం

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..

ప్రజారోగ్యం దృష్ట్యా సర్కార్ కీలక నిర్ణయం

తయారీ, అమ్మకాలపై ఏడాది పాటు నిషేధం విధింపు

సెప్టెంబర్ 10 నుంచి అమల్లోకి వచ్చిన ఉత్తర్వులు



**హైదరాబాద్ సెప్టెంబరు 11 (ప్రజావినికిడి):** ప్రజారోగ్య పరిరక్షణ దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 'అనలాగ్' (కృత్రిమ) పన్నీర్‌పై నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిషేధం ఏడాది పాటు అమల్లో ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. పన్నీర్ పేరిట విక్రయిస్తున్న నాణ్యత లేని, కల్తీ ఉత్పత్తుల వల్ల ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతున్న నేపథ్యంలో ఈ కఠిన చర్యలు చేపట్టింది. **2,5లో...**

# నాణ్యమైన విద్యే లక్ష్యం

: విద్యా వ్యవస్థలో సంస్కరణలపై స్వల్పకాలిక చర్చలో సీఎం రేవంత్ రెడ్డి


'జెన్ ఆల్ఫా, జెన్ బీటా'కు సరిపడా విద్యా విధానం

ప్రపంచంలోనే బెస్ట్ ప్రాక్టీసెస్ ను తీసుకొస్తున్నాం

సలహాలు, సూచనలిస్తే స్వీకరిస్తాం

ప్రభుత్వ పాఠశాలల్లో పెరిగిన విద్యార్థుల సంఖ్య

అదే విద్యాశాఖ మంత్రిగా (నా పనితీరుకు నిదర్శనం



**హైదరాబాద్ సెప్టెంబరు 11 (ప్రజావినికిడి):** జెన్ ఆల్ఫా, జెన్ బీటా తరాలను కూడా దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో సరికొత్త విద్యా విధానాన్ని రూపొంది స్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ వ్యవస్థలోకి ప్రపంచంలోనే బెస్ట్ ప్రాక్టీసెస్ ను తీసుకొస్తున్నామని ఆయన చెప్పారు. శుక్రవారం శాసన సభలో విద్యా వ్యవస్థలో సంస్కరణలపై నిర్వహించిన**మిగతా 2లో...**

## ఆర్మీ ఆయుధాల చోరీ నిందితుల అరెస్ట్

ఆగస్ట్ 31న బెల్ ఆఫ్ ఆర్మ్స్‌లో ఆయుధాల చోరీ

ఆర్మ్స్ ఇన్ ఛార్జ్, అమ్యునేషన్ సెక్షన్ ఇన్ ఛార్జ్ ల సహకారం

28, 29 తేదీల్లో రెక్కీ నిర్వహించిన మల్లేశ్



**హైదరాబాద్ సెప్టెంబరు 11(ప్రజావినికిడి):** హైదరాబాద్‌లోని బొల్లారంలో ఉన్న మద్రాస్ రెజిమెంట్ బెల్ ఆఫ్ ఆర్మ్సులో జరిగిన భారీ ఆయుధాల చోరీ కేసును పోలీసులు, మిలిటరీ అధికారులు అత్యంత సమర్థవంతంగా **మిగతా 2లో...**

## రైతుల మోటార్లకు మీటర్లు పెట్టబోము

ఎక్కడా మీటర్లకు పెట్టాలనే నిబంధన లేదు

అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదారాబాద్,సెప్టెంబరు 11(ప్రజావినికిడి):** రైతుల మోటర్లకు ఎట్టి పరిస్థితుల్లో మీటర్లు పెట్టబోమని, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టంచేశారు. శాసనమండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. రాష్ట్రంలో విద్యుత్ సరఫరా వ్యవస్థను అప్?గ్రేడ్ చేయడానికే కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఆర్?డీఎస్?ఎస్ పథకాన్ని వినియోగించుకుంటామన్నారు. అందులో ఎక్కడా వ్యవసాయ మోటర్లకు మీటర్లకు పెట్టాలనే నిబంధన లేదని భట్టి విక్రమార్క తెలిపారు. అలాంటి భయాందోళన**మిగతా 2లో...**



## త్రిప్రయార్ శ్రీరామ స్వామిని దర్శించుకున్న పవన్

**అమరావతి,సెప్టెంబరు 11(ప్రజావినికిడి):** సుప్రసిద్ధ శ్రీరామ క్షేత్రం, నాలాంబలం యాత్రలో విఖ్యాతిగాంచిన క్షేత్రాల్లో ఒకటిగా పేరు పొందిన కేరళం రాష్ట్రంలోని త్రిప్రయార్ శ్రీ రామస్వామిని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దర్శించుకున్నారు. శుక్రవారం సాయంత్రం దీపారాధన సేవలో పాల్గొన్నారు. ఒక్క రోజు దీపారాధన సేవకు విరాళం అందించి, స్వయంగా దీపాలు వెలిగించి సేవలో పాల్గొన్నారు. ఆలయం ప్రధాన ద్వారం ఎదురుగా శ్రీకృష్ణ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రధాన దీపాల్లో జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆలయ సంప్రదాయాలను అనుసరించి మీనుట్టు, వేదివజిపాడు సేవల్లోనూ పాల్గొన్నారు. ఈ ఆలయానికి సమీపంలో ఆయుర్వేద వైద్యం చేయించుకుంటున్న ఆయన శుక్రవారం స్వామి సేవలో పాల్గొన్నారు.

# ఓ వీరప్పన్.. ఓ రేవంత్!

రేవంత్ సీఎం అవడం.. వీరప్పన్ మంత్రి అయినట్లే: కేటీఆర్

వీరప్పన్ మంత్రి అయితే ఎలా ఉంటుందో, రేవంత్ సీఎం కావడం అలాగే ఉందన్న కేటీఆర్

సీఎం కాకముందు ఆర్టీఐతో బ్లాక్‌మెయిల్ చేసి బతికారని ఆరోపణ

హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాల భూములపై సీఎం కన్ను పడిందన్న మాజీ మంత్రి

భూదందాల వల్లే రేవంత్ రాజీనామా చేయాల్సి వస్తుందని జోస్యం


రెండేళ్లలో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమన్న కేటీఆర్



## మూసీ ప్రాజెక్టుపై అడ్డంకులు

రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ -విచారణ అక్టోబర్ 16కు వాయిదా

**హైదారాబాద్,సెప్టెంబరు 11 (ప్రజావినికిడి):** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు మరోసారి న్యాయపరమైన అడ్డంకులు ఎదురయ్యాయి. ఈ ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పర్యావరణ అనుమతులను సవాల్ చేస్తూ కొందరు రిటైర్డ్ ఇంజినీర్లు చెన్నైలోని 'నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్' (ఎన్జీటీ) దక్షిణాది బెంచ్‌ను ఆశ్రయించారు. ఈ అప్పీల్‌పై విచారణ జరిపిన ట్రిబ్యునల్, ప్రతివాదిగా ఉన్న తెలంగాణ**మిగతా 2లో...**



# ఆర్థిక వారధులను నిర్మిస్తున్న భారత్

: బ్రిక్స్ బిజినెస్ ఫోరం సమావేశాల్లో ప్రధాని మోడీ

వికృత రూపాలతో పోటీతత్వం:రష్యా అధ్యక్షుడు పుతిన్

స్థానిక కరెన్సీల్లో వాణిజ్యం పెరగాలి : పెజెష్కియాన్



**న్యూఢిల్లీ సెప్టెంబరు 11(ప్రజావినికిడి):** : 20వ శతాబ్దం చివరి వరకు అగ్ర స్థానాల్లో వున్న దేశాల స్థానే కొత్తగా ఆవిర్భవిస్తున్న ఆర్థిక వ్యవస్థలు వచ్చి చేరుతున్నాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ చెప్పారు. ఈ పోటీ ఇప్పుడు వికృత రూపాలను అంటే సైనిక దాడులు, ఆంక్షల బెదరింపులు వంటి రూపాలను సంతరిం చుకుంటోందని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ప్రపంచంలో నిర్మాణాత్మకమైన, వ్యవస్థా గతమైన మార్పులకు లోనవుతోందని**మిగతా 2లో...**

# 'భూ భారతి' పేరుతో ప్రజల భూములకు 'భూ హారతి'

తమ్ముడు.. లెట్స్ డూ కుమ్ముడు

రేవంత్ రెడ్డి, పొంగులేటి రాష్ట్రాన్ని దోచేస్తున్నారు

రేవంత్ అధికారంలోకి వచ్చాక పెరిగిన దందాలు

పరాకాష్ఠకు చేరిన భూ దందాలు, ల్యాండ్ కబ్జాలు

అస్మదీయులకు దోచిపెట్టడమే పనిగా పెట్టుకున్నారు

గాంధీల పేరు చెప్పుకుని ఏలుతున్న గజదొంగలు

రాష్ట్రంలో మరో సమాంతర రెవెన్యూ సామ్రాజ్యం

సీఎం రేవంత్‌పై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

22ఏ జాబితా అనేది దురుద్దేశంతో చేసిన దుర్మార్గం

కేవలం భూములను కాజేయడమే పనిగా పెట్టుకున్నారు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్

మంత్రి పొంగులేటి రాజీనామాకు హరీష్ రావు డిమాండ్

తెలంగాణ భవన్‌లో 22ఏ భూ బాధితులతో సమావేశం



**హైదారాబాద్,సెప్టెంబరు 11 (ప్రజావినికిడి):** తెలంగాణ భవన్‌లో సెక్షన్ 22ఏ భూ బాధితులతో జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. తమ్ముడు.. లెట్స్ డూ కుమ్ముడు అన్న రీతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెట్టాపట్టాల్‌వేసుకుని రాష్ట్రాన్ని దోచేసుకుంటున్నారని ఆరోపించారు. కొండల్, తొండల్, అనకొండల్ అంటూ రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల కొండల్ రెడ్డి, పొంగులేటి వర్గీయులను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో భూ దందాలు, ల్యాండ్ కబ్జాలు పరాకాష్ఠకు చేరాయని, అస్మదీయులకు దోచిపెట్టడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారికంగా **మిగతా 2లో...**

# ఆర్మీ ఆయుధాల చోరీ నిందితుల అరెస్ట్

**మొదటిపేజీ తరువాయి**




ఛేదించారు. ఈ వ్యవహారానికి సంబంధించిన పూర్తి వివరాలను తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి మొత్తం నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. చోరీకి గురైన అత్యంత ప్రమాదకరమైన ఆయుధాలు, మ్యాగజైన్లు, బుల్లెట్లు, బైనాక్యులర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు స్పష్టం చేశారు.ఆగస్టు 31న జరిగిన ఈ ఆయుధాల దొంగతనంలో బెల్ ఆఫ్ ఆర్మ్స్ ఇన్ ఛార్జ్, అమ్యునేషన్ సెక్షన్ ఇన్ ఛార్జ్ సహకారం ఉన్నట్లు విచారణలో తేలింది. మొదట బెల్ ఆఫ్ ఆర్మ్స్‌లోకి ప్రత్యక్షంగా ప్రవేశ అర్హత ఉన్న 16 మందిపై దృష్టి సారించిన అధికారులు, సుదీర్ఘ సాంకేతిక విచారణ చేపట్టారు. ఈ క్రమంలో హవాల్దార్లు టి.పి.ఎస్. రావు, మల్లేశ్ అలియాస్ రాజుల ప్రవర్తన అనుమానాస్పదంగా కనిపించడంతో వారిపై నిఘా పెట్టారు. విచారణ సమయంలో మల్లేశ్ అధికారులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసినప్పటికీ, సాంకేతిక ఆధారాలతో నిలదీయడం, అధికారులు అతడి భార్యకు పరిస్థితి వివరించడంతో అసలు నిజం బయటపడింది. భార్య గట్టిగా ప్రశ్నించడంతో మల్లేశ్ ఆయుధాల దొంగతనం ఒప్పుకున్నాడు.

దర్యాప్తు వివరాల ప్రకారం.. నిందితుడు మల్లేశ్ ఆగస్టు 28, 29 తేదీల్లో ఆయుధాగారం వద్ద రెక్కీ నిర్వహించి, రాత్రి వేళల్లో సీసీ కెమెరాలు లేని మార్గాలను గుర్తించాడు. ఆగస్టు 30న కార్గిల్ గేట్ నుంచి లోపలికి వచ్చి పరిస్థితులను గమనించి, 31వ తేదీన పక్కా ప్రణాళికతో ఆయుధాలను చోరీ చేశాడు. ఆర్మీ నుంచి తనను అకారణంగా తొలగించారన్న కోపంతోనే మల్లేశ్ ఈ చర్యకు పాల్పడినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఆయుధాలను చోరీ చేశాక మొదట ఒక చోట పాతిపెట్టి, ఆ తర్వాత మరో ప్రాంతానికి ఎందుకు మార్చాడనే కోణంలో లోతైన విచారణ సాగుతోందని డీజీపీ వివరించారు.

ఈ చోరీకి ఎలాంటి అంతర్జాతీయ ముఠాలతో గానీ, ఉగ్రవాద సంస్థలతో గానీ సంబంధాలు ఉన్నట్లు ఇప్పటివరకు ఆధారాలు లభించలేదని డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. దేశ అంతర్గత భద్రతకు తీవ్ర ముప్పుగా పరిణమించే అవకాశం ఉన్న ఈ ప్రమాదకర ఆయుధాల చోరీని సత్వరమే ఛేదించిన మిలిటరీ అధికారులను, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్‌ను, దర్యాప్తు బృందాలను డీజీపీ సీవీ ఆనంద్ ప్రత్యేకంగా ప్రశంసించారు.

# అనలాగ్ పన్నీర్‌పై నిషేధం

**మొదటిపేజీ తరువాయి**

పన్నీర్ పేరుతో చలామణి అవుతున్న డైరీయేతర, కృత్రిమ ఉత్పత్తుల తయారీ, ప్రాసెసింగ్, ప్యాకింగ్, నిల్వ, రవాణా, పంపిణీ మరియు విక్రయాలపై ఈ నిషేధం వర్తిస్తుంది. ఈ మేరకు రాష్ట్ర ఆహార భద్రతా విభాగం (టీజీ సేఫ్) ఉత్తర్వులు జారీ చేసింది. 2026 సెప్టెంబర్ 10వ తేదీ నుంచి ఈ ఆదేశాలు రాష్ట్రవ్యాప్తంగా తక్షణమే అమల్లోకి వచ్చాయి.ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్, 2006లోని సెక్షన్ 30(2)(ఘ) ప్రకారం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ ఉత్తర్వులతో రాష్ట్రంలో కల్తీ పన్నీర్ తయారీ, విక్రయాలకు అడ్డుకట్ట పడనుంది.

పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓ వీరప్పన్.. ఓ రేవంత్!

## రేవంత్ సీఎం అవడం.. వీరప్పన్ మంత్రి అయినట్లే: కేటీఆర్

సెప్టెంబరు 11 (ప్రజావినికిడి):

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ అటవీ శాఖ మంత్రి అయితే ఎలా ఉంటుందో, భూ దందాలు చేసే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం కూడా అలాగే ఉందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సెక్షన్ 22ఏ భూ బాధితులతో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రేవంత్ సర్కార్ తీరుపై తీవ్ర ఆరోపణలు చేశారు.

సీఎం కాకముందు రేవంత్ రెడ్డి ఆర్టీఐని అడ్డం పెట్టుకుని బ్లాక్‌మెయిల్ చేసి బతికేవారని, అలాంటి వ్యక్తి ఇప్పుడు ఏకంగా ముఖ్యమంత్రి అయ్యారని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఒక ముఠాను ఏర్పాటు చేసి, వారి కనుసన్నల్లో 22ఏ భూ దందా నడిపిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం తెచ్చే ప్రతి స్కీం వెనుక ఒక స్కాం ఉందని, హిల్ట్ పాలసీ, మూసీ రివర్‌ఫ్రంట్, ఫ్యూచర్ సిటీ పేర్లతో వేల ఎకరాల భూములను కాజేసేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఫార్మాసిటీని రద్దు చేసి భూదందాలకు తెరలేపారని దుయ్యబట్టారు.కేసీఆర్ హయాంలో ఫాక్స్‌కాన్ వచ్చిన కొంగరకలాన్ భూములపై రేవంత్ కన్ను పడిందని, అక్కడ రూ.వెయ్యి కోట్ల కుంభకోణానికి సిద్ధమయ్యారని ఆరోపించారు. ధరణి పోర్టల్‌లో వేలిముద్ర లేకుండా ఇంచు భూమి కూడా మార్చలేరని, కానీ ఇప్పుడు భూభారతితో పెద్ద ఎత్తున గోల్‌మాల్ జరుగుతోందని విమర్శించారు.

భూములను కాపాడాల్సిన కాపలాదారులే కబ్జాదారులుగా మారారని అన్నారు. దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో భూదోపిడీ జరుగుతోందని, ఈ వ్యవహారాలతో రేవంత్ రెడ్డి త్వరలోనే రాజీనామా చేయాల్సి వస్తుందని కేటీఆర్ జోస్యం చెప్పారు. మరో రెండేళ్లలో కేసీఆర్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మూసీ ప్రాజెక్టుపై అడ్డంకులు

**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వానికి అధికారికంగా నోటీసులు జారీ చేసింది.మూసీ ప్రక్షాళన పనులకు సంబంధించిన పర్యావరణ నిబంధనలు మరియు అనుమతుల్లో స్పష్టమైన లోపాలు ఉన్నాయని పిటిషనర్లు తమ పిటిషన్‌లో ఆరోపించారు. మూసీ పరివాహక ప్రాంతం మొత్తం 55 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంటే, కేవలం 20 కిలోమీటర్ల పరిధిలో మాత్రమే అధ్యయనం చేయడం సరికాదని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఇదే ప్రాంతంలో ప్రముఖ 'మృగవాణి జాతీయ పార్కు' కూడా ఉన్న విషయాన్ని వారు ట్రిబ్యునల్ దృష్టికి తీసుకువచ్చారు.ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాల పరిసర ప్రాంతాల్లో భారీ నిర్మాణాలు చేపట్టాలన్న ప్రభుత్వ నిర్ణయంపై రిటైర్డ్ ఇంజినీర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ ప్రాంతంలో వాణిజ్య సముదాయాల ఏర్పాటు నిర్ణయం పర్యావరణ సమతుల్యతను దెబ్బతీస్తుందని వాదించారు. ఈ ప్రాజెక్టు వల్ల భవిష్యత్తులో పర్యావరణంపై పడే దుష్ప్రభావాలను సమగ్రంగా విశ్లేషించాల్సిన అవసరం ఉందని పిటిషనర్లు స్పష్టం చేశారు.పిటిషన్‌ను పరిశీలించిన ఎన్జీటీ.. పర్యావరణ అనుమతుల జారీ, ప్రాజెక్టు అమలుకు సంబంధించిన పూర్తి వివరాలను తమ ముందుంచాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. మూసీ ప్రాజెక్టుపై గతంలోనూ కొద్దికాలం క్రితం న్యాయపరమైన వివాదాలు నడిచినా, ఇప్పుడు తాజా పిటిషన్ దాఖలు కావడంతో ఈ వ్యవహారం రాజకీయంగా కూడా తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ అప్పీల్‌పై తదుపరి విచారణను ఎన్జీటీ అక్టోబర్ 16వ తేదీకి వాయిదా వేసింది.

# రైతుల మోటార్లకు మీటర్లు పెట్టబోము

**మొదటిపేజీ తరువాయి**

సృష్టించవద్దని ఆయన సూచించారు. థర్మల్‌తో పాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తి పెంచుకుంటూ వెళ్లాల్సిన అవసరముందని భట్టి విక్రమార్క తెలిపారు.రాష్ట్రంలోని 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందించడానికి ప్రభుత్వం ఏటా రూ.14,000 కోట్లు, 53 లక్షల గృహ వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం 5,000 కోట్లు చెల్లిస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ విధంగా కేవలం సబ్సిడీల రూపంలోనే ఏటా దాదాపు రూ.19,000 కోట్లు ఖర్చవుతోందని ఆయన వివరించారు. ఈ నిధులను సోలరైజేషన్ వైపు మళ్లిస్తే ఖజానాపై భారం తగ్గడంతో పాటు రైతులు స్వయంసమృద్ధి సాధిస్తారన్నారు. పగటిపూట లభించే సోలార్ విద్యుత్ రాత్రివేళ అందుబాటులో ఉండనందున, ఎంపిక చేసిన గ్రామాల్లో బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్స్‌తో మైక్రో గ్రిడ్లను నిర్మిస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. సోలార్ విద్యుత్‌తో పాటు బ్యాటరీ స్టోరేజ్ ద్వారా గ్రామాలకు విద్యుత్ ఇచ్చే 'మైక్రో గ్రిడ్' ప్రాజెక్టులను ప్రయోగాత్మకంగా(పైలట్?) చేపట్టామని ఆయన మండలిలో వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే వీజీఎఫ్ ద్వారా మూడుసార్లు టెండర్లు పిలిచినా, బ్యాటరీ స్టోరేజ్ ఖర్చులు ఎక్కువగా ఉండటం వల్ల కాంట్రాక్టర్లు ముందుకు రాలేదని పేర్కొన్నారు. భవిష్యత్తులో సాంకేతికత పెరిగి బ్యాటరీ ధరలు తగ్గితే ఈ ప్రాజెక్టులు వేగవంతమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు తగినట్లుగా పర్యావరణహితమైన హరిత ఇంధన రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇస్తూ తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2025 విశేషాలను వివరించారు

# ఆర్థిక వారధులను నిర్మిస్తున్న భారత్

**మొదటిపేజీ తరువాయి**

పుతిన్ అన్నారు. 20వ శతాబ్దం ద్వితీయా ర్ధంలో ఆర్థిక అభివృద్ధికి అగ్రగామిగా నిలిచిన దేశాల స్థానే క్రమేపీ నూతన అభివృద్ధి చోదక శక్తులు ఆక్రమిస్తున్నాయని పుతిన్ పేర్కొ న్నారు. అయితే ఈ దేశాలు ఇంకా బాగా అభివృద్ధి చెందిన మౌలిక సదుపాయాలను, సాంకేతి కతను, శాస్త్రీయ అవకాశాలను కలిగివు న్నాయనే వాస్తవాన్ని మనం గుర్తిం చాలన్నారు. మానవాళి స్వభావం, ఆర్థిక వ్యవస్థ రెండూ మార్పు చెందుతునే వుంటా యన్నారు. ఈ మార్పుతో పాటూ రష్యాకు చెందిన పశ్చిమ దేశాల పోటీదారులు తమ పూర్వపు పోటీ తత్వాన్ని తిరిగి సముపార్జిం చుకునేందుకు శాయశక్తులా పనిచేస్తున్నారని పుతిన్ పేర్కొన్నారు. అయితే ఈ పోటీతత్వం అనేది చాలాసార్లు వికృత చేష్టలతో ముడిపడి వుంటుందన్నారు. భౌతిక దాడులకు దిగడం, చమురు పైప్‌లైన్లు ధ్వంసం చేయడం, అంతర్జాతీయ రవాణా కారిడార్లను అడ్డుకోవడం,సముద్రపు నౌకలను స్వాధీనం చేసుకోవడం, అక్రమంగా ఇతరత్రా ఆంక్షలు విధించడం వంటి చర్యలకు దిగుతూంటారని అన్నారు.

**స్థానిక కరెన్సీల్లో వాణిజ్యం పెరగాలి : పెజెష్కియాన్**

అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ కేవలం కొన్ని దేశాలపైనే ఆధారపడడం వల్ల ఎదురయ్యే ముప్పులు, ప్రమాదాల గురించి ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రముఖంగా పేర్కొన్నారు. స్థానిక కరెన్సీల్లో బ్రిక్స్ దేశాల మధ్య వాణిజ్యం పెరగాలని పిలుపిచ్చారు. ఆర్థిక భద్రతను దేశ, ప్రాంతీయ భద్రత నుండి ఎలా వేరుచేయలేమో తమ దేశంపై అమెరికా, ఇజ్రాయిల్ జరిపిన దాడులు రుజువు చేశాయని అన్నారు. రాజకీయంగా ఒత్తిడి తీసుకురావడానికి ఆర్థిక సాధనాలను ఉపయోగించడం పెరిగిందని అన్నారు. ఈనాడు ప్రపంచం ఎదుర్కొంటున్న ఈ సవాళ్ళకు బ్రిక్స్ దేశాల స్పందన ఎలా వుండబోతోందో చెప్పాలని ఆయన అక్కడ వున్న నేతలను ఉద్దేశించి ప్రశ్నించారు. ఒక ఆర్థిక సాధనంపై లేదా సాంకేతికతపై గుత్తాధిపత్యాన్ని ప్రదర్శించడం ద్వారా ఏ దేశమూ మరో దేశం యొక్క చట్టబద్ధమైన వాణిజ్యాన్ని దెబ్బతీయలేని వాతావరణాన్ని బ్రిక్స్ సృష్టించాలని ఆయన కోరారు. ఇందుకు గానూ గ్లోబల్ సౌత్ దేశాల ఆర్థిక వ్యవస్థలు ఎలాంటి పరిస్థితులనైనా తట్టుకునేలా వాటి అంతర్గత బలాన్ని పరిపుష్టం చేయాలన్నారు. ఆర్థికంగా ఎలాంటి దెబ్బలు తగిలినా, సంక్షోభాలు ఎదురైనా వాటిని దీటుగా ఎదుర్కొనేందుకు అవసరమైన వనరులను, వ్యవస్థలను నిర్మించాల్సి వుందన్నారు.

**ఆర్థిక వారధులను నిర్మిస్తున్న భారత్**

ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య అడ్డంకులు, అవరోధాలు పెరుగుతుండగా మరోపక్క భారత్ ఆర్థిక వారధులను నిర్మిస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. "అడ్డంకులను తగ్గించడం, వ్యాపార, వాణిజ్యాలకు గల అవకాశాలను పెంపొందించడం ఇదొక్కటే తమ దృక్పథమని స్పష్టంచేశారు. 2014 నుంచి భారత్, దాదాపుగా 40దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకుందని తెలిపారు. ఈ ఏడాది బ్రిక్స్‌దేశాల అధ్యక్ష స్థానం హోదాలో వ్యవసాయం, ఆరోగ్యం, నైపుణ్యాలు, స్మార్ట్ గ్రిడ్‌లు వంటి రంగాల్లో కొత్త సహకార నెట్‌వర్క్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇక్కడ భారత మంటపంలో జరుగుతున్న బిజినెస్ ఫోరం సమావేశాల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. స్టార్టప్‌లను, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఇ)లను మార్కెట్లు, ఫైనాన్స్‌తో అనుసంధానించేం దుకు బ్రిక్స్ ఇంక్యుబేటర్ నెట్‌వర్క్, బ్రిక్స్ ఎంఎస్ఎంఈ పోర్టల్, స్టార్టప్ ఇన్నొవేషన్ ఫండ్ వంటి అదనపు చొరవలను భారత్ చేపట్టిందని తెలిపారు. "సముద్రమార్గాలన్నీ సురక్షితంగా వున్నపుడు, సరఫరా మార్గాలు తెరిచివున్నపుడు, నావికులకు భద్రత వున్నపుడు మా త్రమే అంతర్జాతీయ వాణిజ్యం ముందుకు సాగుతుంది"అని మోడీ స్పష్టంచేశారు. మొత్తంగా ప్రపంచ జనాభాలో 50శాతం బ్రిక్స్ దేశాల్లోనే వున్నారని, అంతర్జాతీయ జీడీపీలో 40శాతం వాటా ఈ దేశాలదేనని, వాణిజ్యంలో 25శాతానికి పైగా వాటా ఈ దేశాలదేనని మోడీ గుర్తు చేశారు. "అదొక్కటే కాదు, ఇన్నేళ్ళలో అంతర్జాతీయ జిడిపి దాదాపుగా రెండున్నర రెట్లు పెరగగా, బ్రిక్స్ దేశాల సంయుక్త జీడీపీ ఏకంగా దాదాపు నాలుగున్నర రెట్లు పెరిగింది." అని మోడీ తెలిపారు. అంటే బ్రిక్స్ దేశాల ఆర్థిక శక్తిసామర్ధ్యాలు ప్రపంచ ఆర్థికవ్యవస్థ శక్తి సామర్థ్యాలతో పోలిస్తే దాదాపుగా రెట్టింపుగా వుందన్నారు.

# నాణ్యమైన విద్యే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి**

స్వల్పకాలిక చర్చలో సీఎం మాట్లాడారు. తెలంగాణ విద్యా విధానంపై సభలో చర్చ జరగడం ఒక శుభ పరిణామమని అన్నారు. చర్చ సందర్భంగా సభ్యుల నుంచి వచ్చే సూచనలపై సమీక్షించి తగిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం ప్రయత్ని స్తుందని హామీ ఇచ్చారు. దేశ తొలి ప్రధాని నెహ్రూ ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రెండు అంశాలను ప్రాధాన్యతగా తీసుకున్నారని గుర్తు చేశారు. దేశంలోని ఏ విద్యా సంస్థ అయినా నెహ్రూ వేసిన పునాదులపైనే నిర్మితమైందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న చాలా యూనివర్సిటీలు ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన వేనని తెలిపారు. విద్య ఒక్కటే ప్రజల జీవితాల్లో వెలుగును తీసుకొ స్తుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సీపెక్ సర్వేలో సామాజిక వెనుకబాటుకు ఆస్తులు, అంతస్తులు కాకుండా విద్య లేకపోవడమే కారణమని తేలిందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రపంచంతో పోటీ పడాలంటే విద్యా విధానంలో తీసుకు రావాల్సిన అంశంపై చర్చించాల్సిన అవసరం ఉందని అభి ప్రాయపడ్డారు. ఆ దిశగా విద్యా కమిషన్ ఏర్పాటు చేశామనీ, ఆ కమిషన్ ఇచ్చిన నివేదికను పరిశీలిం చినట్టు తెలిపారు. అనంతరం కె. కేశవరావు నేతృత్వం లో కమిటీని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఆ కమిటీకి సభ్యులు సల హాలు, సూచ నలు అందిస్తే ప్రభు త్వం స్వీకరిం చేందు కు సిద్ధం గా ఉందని స్పష్టం చేశారు. విద్య కోసం బడ్జెట్ ను 15 శాతానికి పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 2023-24 బడ్జెట్ లో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యాశాఖ కు రూ.19,093 కోట్లు కేటాయిస్తే, తమ ప్రభుత్వం 2024-25 బడ్జెట్ లో రూ.21,292 కోట్లు కేటాయించిందని గుర్తుచేశారు. దానిని 2025-26 బడ్జెట్ లో రూ.23,108 కోట్లకు, 2026-27 బడ్జెట్ లో రూ. 26,647 కోట్లకు పెంచినట్టు తెలిపారు.

కేవలం మూడేండ్లలో విద్యా శాఖ బడ్జెట్ ను రూ.7,554 కోట్లకు పెంచామని వివరించారు. విద్యా శాఖకు పూర్తి స్థాయి మంత్రి లేరని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శిం చడాన్ని ప్రస్తావి స్తూ, ముఖ్య మంత్రి ఆ శాఖను నిర్వ హిస్తున్నా రంటే ఆది అత్యంత ప్రధాన మైనదని అర్థమని సీఎం తెలిపారు.ముఖ్య మంత్రిగా తాను విద్యపై సమీక్షిస్తే ఆ సమీక్షలో మొత్తం వ్యవస్థ ఉంటుందని చెప్పారు.ఆ మాత్రం తేడా కూడా సభ్యునికి తెలియకపోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. తనకు విద్యా శాఖపై ఒక ప్యాషన్ ఉందని తెలిపారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లో నే ఉందని, తలరాతలు మార్చేది విద్యా అని నమ్మి విద్యా శాఖ తన దగ్గర పెట్టుకున్నానని వివరణ ఇచ్చారు. ప్రపంచంలోనే బెస్ట్ ప్రాక్టీసెస్ ను తీసుకొచ్చే క్రమంలో కొన్ని నిర్ణయాలు చేసినప్పుడు కొన్ని వివాదాలు తలెత్తుతాయంటూ, అలాంటిదే పాలిటె క్నిక్ కాలేజీలకు సంబంధించిన జీవో ఎంఎస్ నెం.97 అని సీఎం ఉదహరించారు.

**విద్యకు ప్రాధాన్యం :మంత్రి శ్రీధర్ బాబు**

అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు ఈ అంశంపై చర్చను ప్రారంభిస్తూ తమ ప్రభుత్వానికి విద్య, వైద్యం ప్రాధాన్యాంశాలని చెప్పారు. అందుకే రెండున్నరేండ్లలో విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టామని చెప్పారు. ప్రీప్రైమరీ సెక్షన్లను ప్రారంభించామనీ, రెడీ టూ వర్క్ ఫోర్స్ గా తీర్చి దిద్దేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీగా ప్రారంభం, కరిక్యులంలో మార్పులు చేర్పులు, ప్రముఖ కంపెనీల్లో ఇంటర్న్ షిప్, డిగ్రీ, ఇంజినీరింగ్ లో బీఎఫ్ఎస్ఐ కోర్సులకు శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ , ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఆ పథకాన్ని విద్యా సంస్థల్లో బోధన, భోధనేతర సిబ్బందికి వర్తింపు, 104 టీపీఎస్ ల ఏర్పాటు, టీ హబ్ తరహాలో వరంగల్ లో ఇంక్యుబేషన్ హబ్ ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. తమ హయాంలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో అడ్మిషన్స్ 27 శాతానికి పెరిగాయని హర్షం వ్యక్తం చేశారు. రూ.21 వేల కోట్ల అంచనాతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్టు వివరించారు. డైట్ చార్జీలను 40 శాతం, కాస్మొటిక్ చార్జీలను 212 శాతం పెంచిన విషయాన్ని గుర్తుచేశారు. మెగా డీయస్సీని నిర్వహించడంతో పాటు టీచర్ల బదిలీలు, పదోన్నతులు చేపట్టామని శ్రీధర్ బాబు తెలిపారు.

విదేశాల్లో విజయవంతంగా అమలవుతున్న విద్యా సంస్కరణలను పరిశీలించేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులను అక్కడికి పంపించినట్టు తెలిపారు. రూ.500 కోట్లతో 93 కేజీబీవీలను ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ గా అభివృద్ధి చేసే ప్రక్రియను ప్రారంభించినట్టు వెల్లడించారు. కోఠి ఉమెన్స్ కళాశాలను మహిళా యూనివర్సిటీగా మార్చి రూ.500 కోట్లు కేటాయింపు, రాష్ట్రంలో 65 ఐటీలను ఏటీసీలుగా అభివృద్ధి చేసి, మరో 127 ఐటీఐలను ఏటీసీలుగా మార్చేందుకు ప్రణాళిక రూపొందించి అమలు చేస్తోందని మంత్రి వివరించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించినట్టు తెలిపారు. తమకు బేషజాలు లేవనీ, విద్యావ్యవస్థను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వం అందరి సలహాలు, సూచనలు స్వీకరిస్తుందని స్పష్టం చేశారు.

# 'భూ భారతి' పేరుతో ప్రజల భూములకు 'భూ హారతి'

**మొదటిపేజీ తరువాయి**

ఒక రెవెన్యూ వ్యవస్థ ఉంటే.. తెరవెనుక అదృశ్య శక్తులతో కూడిన మరో సమాంతర రెవెన్యూ సామ్రాజ్యం నడుస్తోందని కేటీఆర్ సంచలన ఆరోపణ చేశారు. ఫైళ్లు ఎవరి ఆదేశాల మేరకు కదులుతున్నాయో, అసైన్డ్ భూములు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందన్నారు. లగచర్లలో తమ అల్లుడికి భూములు కట్టబెట్టడానికి గిరిజనుల పొలాలను గుంజుకున్నారని, హైదరాబాద్ చుట్టూ ఉన్న రూ. వేల కోట్ల విలువైన 10 వేల ఎకరాల భూములపై సీఎం రేవంత్ రెడ్డి కన్ను పడిందని విమర్శించారు. మూసీ ముసుగులోనూ, ఫ్యూచర్ సిటీ పేరుతోనూ పెద్ద ఎత్తున రియల్ దందాకు తెరలేపారని దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో కొంగరకలాన్‌కు ఫాక్స్‌కాన్ వంటి దిగ్గజ కంపెనీ తెచ్చి ప్రాంతపు రూపురేఖలు మార్చితే, రేవంత్ రెడ్డి మాత్రం రూ. 200 కోట్ల విలువైన భూమిని తన తమ్ముడికి చెందిన కంపెనీకి కేవలం రూ. 7 కోట్లకే అడ్డికి పావుశేరు లెక్కన కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపించారు. రూ. 1,000 కోట్ల మాయాజాలానికి తెరతీసి కొంగరకలాన్ భూములను కాజేసే కుట్ర జరుగుతోందన్నారు. భూములు ఇచ్చేందుకు నిరాకరించిన సామాన్యుల స్థలాలను ఉద్దేశపూర్వకంగానే నిషేధిత జాబితా అయిన 22ఏ కింద పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాకముందు రియల్ ఎస్టేట్ రంగానికి ఎలాంటి భరోసా లేదని, కానీ కేసీఆర్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే నీరు, విద్యుత్ సమస్యలను తీర్చి భూముల విలువను ఊహించని స్థాయికి తీసుకెళ్లారని కేటీఆర్ గుర్తుచేశారు. ఒకప్పుడు ఎకరం రూ. 5 లక్షలు ఉన్న భూమి కేసీఆర్ హయాంలో రూ. 50 లక్షలకు పెరిగిందని, దీంతో ప్రజలు భూమిపై పెట్టుబడులు పెట్టేందుకు ధైర్యంగా ముందుకు వచ్చారని తెలిపారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో భూమి కనిపిస్తే బుక్క పెట్టు.. జాగా కనిపిస్తే పాగా వేయ్ అనే చందంగా దందాలు నడుస్తున్నాయని విమర్శించారు. గాంధీల పేరు చెప్పుకుని రాష్ట్రాన్ని ఏలుతున్న లీడర్లు గజదొంగల్లా మారారని ఆరోపించారు. గతంలో ధరణి పోర్టల్‌లో బయోమెట్రిక్ వేలిముద్ర పడితే తప్ప అంగుళం భూమి కూడా మారేది కాదని, కానీ నేటి కాంగ్రెస్ భూభారతి అవతారంలో భూముల గోల్‌మాల్‌ను యథేచ్ఛగా నడిపిస్తున్నారని ధ్వజమెత్తారు. సెక్షన్ 22ఏ ఆధారంగా ఓ ముఠాను ఏర్పాటు చేసుకుని అమాయక ప్రజల ఆస్తులను గుంజుకుంటున్న ఈ కుంభకోణంపై ప్రభుత్వం తక్షణమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బాధితుల తరఫున బీఆర్ఎస్ పోరాడుతుందని, ప్రభుత్వం చేస్తున్న ఈ అక్రమాలపై న్యాయపరంగా, ప్రజాక్షేత్రంలోనూ నిలదీస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన నిషేధిత భూముల జాబితా (22ఏ) వివాదంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 22ఏ జాబితాలో ప్రజల భూములను చేర్చడం కేవలం సాంకేతిక పొరపాటు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే దురుద్దేశంతో చేసిన పెద్ద దుర్మార్గమని ఆయన ఆరోపించారు. . ప్రస్తుత ప్రభుత్వం 'భూ భారతి' పేరుతో ప్రజల భూములకు 'భూ హారతి' పడుతోందని ఆయన ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనను పూర్తిగా పక్కనపెట్టి, కేవలం భూములను కాజేయడమే పనిగా పెట్టుకున్నారని హరీశ్ రావు దుయ్యబట్టారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 వేల ఎకరాల పాలిటెక్నిక్ కళాశాలల భూములపై ప్రభుత్వం కన్నేశందని ఆరోపించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ఫోన్ చేస్తే చాలంటూ ప్రచారం చేసుకున్నారని, కానీ బాధితులు నేరుగా వెళ్లి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసినా ఎలాంటి న్యాయం జరగడం లేదని విమర్శించారు. మరోవైపు హైడ్రా పేరుతో పేదల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తున్న ప్రభుత్వం, బడా బాబులు నిర్మించిన భారీ అక్రమ కట్టడాల జోలికి మాత్రం వెళ్లడం లేదని మండిపడ్డారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఏమాత్రం నైతిక బాధ్యత ఉన్నా తక్షణమే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రి నివాసాన్ని 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించుకున్న వారు, అదే జాబితాలో నానా ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజల భూములు మరియు ఇళ్లను ఎందుకు తొలగించడం లేదని సూటిగా నిలదీశారు. తక్షణమే పేదల ఆస్తులను 22ఏ జాబితా నుంచి తొలగించాలని, బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ ముందుండి రాజీలేని పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
శనివారం 12 సెప్టెంబర్ 2026

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగాలు కల్పించడంలో విఫలం

## ఏఐవైఎఫ్ రాష్ట్ర నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మర్రి శ్రీమాన్, నిర్లేకంటి శ్రీకాంత్






**హిమాయత్, (ప్రజావినికిడి):**
కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైయ్యాయని ఏఐవైఎఫ్ రాష్ట్ర నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మర్రి శ్రీమాన్,నిర్లేకంటి శ్రీకాంత్ లు మండిపడ్డారు. ఈ నెల 8,9,10 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగిన ఏఐవైఎఫ్ 4వ రాష్ట్ర మహాసభ ఎన్నుకున్న ఏఐవైఎఫ్ నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని హైదరాబాద్, హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి డా.వలి ఉల్లాహ్ ఖాద్రి జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరి ధర్మేంద్రలు ప్రకటించారు. ఏఐవైఎఫ్ నూతన రాష్ట్ర అధ్యక్షులుగా మర్రి శ్రీమాన్(ఖమ్మం), ప్రధాన కార్యదర్శిగా నేర్లకంటి శ్రీకాంత్ (హైదరాబాద్), వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాము (మహబూబ్ నగర్),డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగా పేరబోయిన మహేందర్ (యాదాద్రి), ఉపాధ్యక్షులుగా మానస్ కుమార్ (పెద్దపల్లి),ఫహీం దాదా (కొత్తగూడెం), జనగాం రాజ్ కుమార్ (సిద్దిపేట),స్వప్న (మేడ్చల్), సహాయ కార్యదర్శులుగా టి. సత్య ప్రసాద్ (మేడ్చల్),లింగం రవి (మంచిర్యాల), చింతల రమేష్ (ఖమ్మం), సాంబమూర్తి (వరంగల్),శివ కుమార్ (రంగారెడ్డి)లతో పాటు 71మంది నూతన కౌన్సిల్, 29మందితో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని డా. వలి ఉల్లాహ్ ఖాద్రి వెల్లడించారు.ఈ సందర్బంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మర్రి శ్రీమాన్, నిర్లేకంటి శ్రీకాంత్ లు మాట్లాడుతూ ప్రధానంగా నిరుద్యోగ సమస్యతోపాటు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం పరిరక్షణకై మిలిటెంట్ పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఏఐవైఎఫ్ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి ఆర్. బాలకృష్ణ,షేక్ మహమూద్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సల్మాన్ బేగ్, సమితి సభ్యులు మజీద్ అలీ ఖాన్,రాజ్ కుమార్,చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో ఇద్దరు వ్యవసాయ కూలీలు మృతి

## ఒకరికి తీవ్ర గాయాలు



గాయపడిన వ్యక్తి పోశెట్టి నరేష్


పంది సమ్మయ్య (ఫైల్ ఫోటో...)


తుమ్మ అభిషేక్ (ఫైల్ ఫోటో...)

**వాజేడు, సెప్టెంబర్ 12,(ప్రజావినికిడి):**
వాజేడు మండలం పేరూరు గ్రామంలో త్రీఫేస్ లైన్ విద్యుత్ షాక్ తో పంది సమ్మయ్య (59)తుమ్మ అభిషేక్(25) ఇద్దరు మృతి చెందారు.మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి అని గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం తాటి శంకరయ్య మిర్చి చేనులో మల్చింగ్ పేపర్ వేయడానికి వెళ్లిన 8 మంది వ్యక్తులలో చిన్న గొల్లగూడెం గ్రామానికి చెందిన పంది సమ్మయ్య, పేరూరు గ్రామానికి చెందిన తుమ్మ అభిషేక్,పోశెట్టి నరేష్,ముగ్గురు విద్యుత్ షాక్ కు గురయ్యారని, మొత్తం 8 మంది మిర్చి తోటకు మల్చింగ్ పేపర్ వేయటానికి వెళ్లారని,వెళ్లిన ముగ్గురిలో ఒకరు పేపర్ వేసిన అనంతరం ఆయాసంతో శాదా తీర్చడానికి చేను చుట్టూ ప్రహరీ అమర్చిన సిమెంటు పోలును పట్టుకోవడంతో దానికి అమర్చిన పెన్సిలిన్ వైరు పైన విద్యుత్ పోల్ నుంచి అమర్చిన మోటర్ వైరు తెగి ఉండటంతో వర్షం పడటంతో ఒక్కసారి షాక్ కొట్టిందని,షాక్ తగిలిన వ్యక్తిని కాపాడపోయి మరొకరు మృతి చెందారని, ఇద్దరిని కాపాడబోయిన మూడో వ్యక్తి ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని తెలిపారు. గమనించిన స్థానికులు పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కోసం108 సాయంతో ఏటూర్ నాగారం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తులు మార్గమధ్యలో మృతి చెందారని తెలిపారు.మృతుడు పంది సమ్మయ్య కు ఇద్దరు కుమారులు, ఒక కూతురు, తుమ్మ అభిషేకు ఒక కూతురు ఉన్నారు. పేరూరు గ్రామంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుల బంధుమిత్రులు కన్నీరు మున్నీరుతో విలపిస్తున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# 220 కేవీ విద్యుత్ లైన్ అలైన్‌మెంట్ మార్చాలి

**: మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు**

**ప్రైవేట్ భూములపై 220 కేవీ లైన్ వద్దు**

**220 కేవీ లైన్‌పై రైతుల అభ్యంతరాలు సంయుక్త సర్వేకు డిమాండ్**

**నీటి ప్రవాహాలు, పట్టా భూములకు నష్టం కలగొద్దు**

**220 కేవీ విద్యుత్ లైన్ అలైన్‌మెంట్‌పై బక్కని నర్సింహులు అభ్యంతరం**

**ప్రైవేట్ భూములు,నీటి ప్రవాహ మార్గాలు దెబ్బతినకుండా ప్రత్యామ్నాయ మార్గాన్ని పరిశీలించాలని డిమాండ్**





**షాద్‌నగర్,(ప్రజావినికిడి):**
నియోజకవర్గ పరిధిలోనీ ఎలికట్ట గ్రామ శివారు లో ఎంస్ గిరిధారి బిల్డ్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విద్యుత్ సరఫరా కోసం ప్రతిపాదించిన 220 కేవీ హైటెన్షన్ విద్యుత్ ప్రసార లైన్ ఏర్పాటుపై మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్,చేవెళ్ల ఇరిగేషన్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్‌కు ప్రతినిధిత్వం సమర్పించారు.
ప్రతిపాదిత విద్యుత్ లైన్ మార్గం ప్రైవేట్ పట్టా భూముల మీదుగా,నీటి ప్రవాహాలు,ఎఫ్‌టీఎల్,బఫర్ ప్రాంతాలు,సహజ డ్రైనేజీ, క్యాచ్‌మెంట్ ప్రాంతాలకు సమీపంగా వెళ్తున్నట్లు స్థానిక రైతులు,భూ యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. భారీ విద్యుత్ టవర్లు,హైటెన్షన్ లైన్లు ఏర్పాటు చేస్తే భూముల వినియోగం,వ్యవసాయ కార్యకలాపాలు, భవిష్యత్ అభివృద్ధి,ఆస్తుల విలువపై ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు.ప్రతిపాదిత అలైన్‌మెంట్,టవర్ వారీగా సర్వే నంబర్లు, భూముల యాజమాన్య వివరాలు, అవసరమైన భూమి విస్తీర్ణం, రైట్ ఆఫ్ వే, పరిహారం విధానం వంటి వివరాలను ప్రభావిత భూ యజమానులకు స్పష్టంగా వెల్లడించలేదని బక్కని నర్సింహులు పేర్కొన్నారు. ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా పనులు ప్రారంభించడం వల్ల వారు తమ భూములపై ప్రతికూల ప్రభావాన్ని ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.చేవెళ్ల ఇరిగేషన్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ 2026 సెప్టెంబర్ 9న జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను కూడా ఆయన ప్రస్తావించారు. టవర్ పీ-ఎల్ఓసీ-39-ఏకు సంబంధించి నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని, స్ట్రీమ్‌కు 11.70 మీటర్ల బఫర్ నిర్వహించాలని, నిర్మాణ సమయంలో దెబ్బతిన్న ప్రవాహ మార్గాలు,ఒడ్డులను పునరుద్ధరించాలని ఆదేశించినట్లు తెలిపారు. వరదల సమయంలో తలెత్తే నష్టాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.



### రెవెన్యూ,ఇరిగేషన్,టీఎస్ ట్రాన్స్‌కో అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలి "బక్కని"

ఈ నేపథ్యంలో రెవెన్యూ,ఇరిగేషన్, టీఎస్ ట్రాన్స్‌కో అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి సర్వే నిర్వహించాలని బక్కని నర్సింహులు కోరారు.ప్రతి సర్వే నంబర్‌కు సంబంధించిన భూమి పట్టా,ప్రభుత్వ భూమి,నీటి వనరు,ఎఫ్‌టీఎల్,బఫర్ జోన్, నాలా,సహజ డ్రైనేజీ వంటి అంశాలను స్పష్టంగా గుర్తించి మ్యాప్ చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రైవేట్ భూములపై విద్యుత్ టవర్లు లేదా ప్రసార మార్గం ఏర్పాటు చేస్తే సంబంధిత భూ యజమానులకు చట్టప్రకారం పరిహారం, నష్టపరిహారం అందించే విధానాన్ని ముందుగానే తెలియజేయాలని కోరారు.భూమి వినియోగంపై విధించే పరిమితులు, రైట్ ఆఫ్ వే వివరాలు, పరిహారం లెక్కింపు విధానం కూడా పారదర్శకంగా వెల్లడించాలని సూచించారు.
అదేవిధంగా ప్రస్తుత మార్గం ఎందుకు ఎంపిక చేశారో, ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించారా లేదా,ప్రభుత్వ మరియు ప్రైవేట్ భూములపై వాటి ప్రభావం ఎంత ఉంటుందో అధికారులు ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. సాంకేతికంగా సాధ్యమైన మార్గాల్లో ప్రజలకు తక్కువ నష్టం కలిగించే అలైన్‌మెంట్‌ను ఎంపిక చేయాలని కోరారు.
గిరిధారి బిల్డ్ ఎస్టేట్ వంటి నిర్దిష్ట ప్రైవేట్ సంస్థకు విద్యుత్ సరఫరా కోసం చేపడుతున్న ప్రాజెక్టు కావడంతో మార్గం ఎంపికలో మరింత పారదర్శకత, ప్రజా ప్రయోజనం,భూ యజమానుల హక్కులను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని బక్కని నర్సింహులు పేర్కొన్నారు.

### పనులు నిలిపివేసి సమగ్ర సర్వే చేయాలి

వివాదాస్పద ప్రైవేట్ భూములు, ఎఫ్‌టీఎల్,బఫర్ ప్రాంతాలు,నీటి ప్రవాహ మార్గాలు,సహజ డ్రైనేజీ ప్రాంతాల్లో ఎలాంటి శాశ్వత నిర్మాణ పనులు చేపట్టకుండా ముందుగా సమగ్ర పరిశీలన చేయాలని ఆయన కోరారు. ప్రభావిత రైతులు,భూ యజమానులకు ముందస్తు సమాచారం ఇచ్చి వారి సమక్షంలో సంయుక్త సర్వే నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.ప్రతిపాదిత 220 కేవీ లైన్‌కు సంబంధించిన పూర్తి అలైన్‌మెంట్ మ్యాప్,టవర్ వారీ సర్వే నంబర్లు,చట్టబద్ధ అనుమతులు, రైట్ ఆఫ్ వే, పరిహారం విధానం, ప్రత్యామ్నాయ మార్గాల వివరాలను బహిర్గతం చేయాలని కోరారు.ప్రజల అభ్యంతరాలను స్వీకరించి వాటిని నిష్పక్షపాతంగా పరిశీలించిన అనంతరం మాత్రమే తుది నిర్ణయం తీసుకోవాలని తెలిపారు.సంబంధిత అధికారులు చట్టపరమైన ప్రక్రియను పాటించకుండా పనులు కొనసాగిస్తే ప్రభావిత రైతులు,భూ యజమానులు తమ హక్కుల పరిరక్షణ కోసం న్యాయపరమైన మార్గాలను ఆశ్రయించే పరిస్థితి ఏర్పడుతుందని బక్కని నర్సింహులు పేర్కొన్నారు.ప్రజలకు ఇబ్బంది కలగకుండా, సాంకేతికంగా సాధ్యమైన ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించి,పూర్తి పారదర్శకతతో 220 కేవీ విద్యుత్ లైన్ అలైన్‌మెంట్‌పై నిర్ణయం తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు


TELUGU DESAM PARTY
TELANGANA STATE
NTR Bhavan, Road No. 2,
Banjara Hills, Hyderabad-500034.

తెలుగుదేశం పార్టీ
తెలంగాణ రాష్ట్రం
ఎన్.టి.ఆర్. భవన్, రోడ్ నెం.2,
బంజారా హిల్స్, హైదరాబాద్-50003

appropriate relief against arbitrary interference with private property and for protection of public and water-body interests, besides enforcement of the procedure established by law.

PRAYER

Therefore, I respectfully request the competent authorities to treat this representation as urgent and as one made in the larger public interest; to keep in abeyance all irreversible works at disputed locations until due verification; to call for and verify the complete sanctioned alignment and statutory permissions; to conduct a joint Revenue–Irrigation–TSTRANSCO survey in the presence of affected landowners; to identify and demarcate private patta lands, Government lands, FTL, prescribed buffer zones, streams, nalas, feeder channels and relevant natural drainage/catchment features; to furnish the applicable statutory authorization and Right of Way/compensation procedure; to receive and objectively consider objections of the affected public; to examine technically feasible alternative alignments causing minimum public inconvenience; and thereafter to pass a reasoned speaking order in accordance with law before permitting further irreversible erection of towers or laying of the proposed 220 KV transmission line.

Yours faithfully,

Sri Bakkani Narsimlu
Former Member of Legislative Assembly, Shadnagar
Politburo Member, Telugu Desam Party
Shadnagar, Ranga Reddy District, Telangana
Place: Shadnagar
Date: ____________

# వీధి దీపాలు ఏర్పాటు చేసిన సర్పంచ్



**వాజేడు, సెప్టెంబర్ 12,(ప్రజావినికిడి):**
గుమ్మడిదొడి గ్రామ పంచాయతీలో పిఎం, జెయుజిఎ, పథకం లో బాగంగా గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన కరెంటు పోల్స్ కి వీధి దీపాలు ఏర్పాటు చేయించిన సర్పంచ్ బొదెబోయిన భరత్ కుమార్, వారి అద్వర్యంలో కొత్త కరెంటు లైన్లు,కొత్త మీటర్లు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో విధ్యుత్ సిబ్బంది గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

# 2.10 కేజీల గంజాయి పట్టివేత..


## కారులో గంజాయి అమ్ముతున్న మహిళ అరెస్ట్



**నాంపల్లి, (ప్రజావినికిడి):** దూల్పేట్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని సీతారాం బాగ్ రోడ్ లో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు దూల్పేట్ ఎక్సైజ్ స్టేషన్ ఎస్ హెచ్ఓ, స్టేషన్ సీఐలు సిబ్బంది కలిసి మంగురు బస్తిలో కారులో గంజాయి పాకెట్లను అమ్మకాలు జరుపుతున్న మహిళను అరెస్ట్ చేశారు.వారి వద్ద నుండి 2.10 కేజీల గంజాయి ప్యాకెట్లతో పాటు కారును కూడా స్వాధీనం చేసుకున్నట్లు దూల్పేట్ ఎస్ హెచ్ ఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు.ప్రవీణ్ కుమార్ తో పాటు విప్లవ రెడ్డి, వెంకన్న సిఐలు జనార్దన్,సాబీర్ హెడ్ కానిస్టేబుల్ ఈ దాడిలో పాల్గొన్నారు.ఈ కేసులో కే.రాజేశ్వరి అనే మహిళను అరెస్ట్ చేశారు. ఈ కేసుతో సంబంధం ఉన్న మకన్ లాల్,రాం లాల్,లకన్ లాల్ కు సంబంధం ఉండడంతో వీరిపై కూడా కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

# సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదన విరమించుకోండి

## అసెంబ్లీలో గళం వినిపించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్‌నగర్,(ప్రజావినికిడి):**
నియోజకవర్గంలోని సిద్దాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదనను పూర్తిగా విరమించుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని కోరారు.సిద్దాపూర్ డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను స్థానిక ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని,దీనిపై ఆందోళనలు కొనసాగుతున్నాయని సభ దృష్టికి తీసుకెళ్లారు.షాద్‌నగర్ ప్రాంతం హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి అత్యంత సమీపంలో ఉందని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. ఇలాంటి ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్‌లోపర్యావరణపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని,ప్రజల ప్రయోజనాలను దృష్టిలోఉంచుకునిప్రతిపాదనను పునరాలోచించాలని కోరారు.

**కాలుష్య రహిత పరిశ్రమలకు ప్రజల సహకారం**

షాద్‌నగర్ ప్రాంత అభివృద్ధికి అనుగుణంగా కాలుష్య రహిత పరిశ్రమలను ఏర్పాటు చేస్తే స్థానిక ప్రజలు పూర్తిగా సహకరిస్తారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ముఖ్యంగా ఐటీ పరిశ్రమలు,డేటా సెంటర్లు, మల్టీనేషనల్ కంపెనీలు,ఇతర కాలుష్య రహిత సంస్థలు ఈ ప్రాంతానికి వస్తే ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.డంపింగ్ యార్డ్‌కు బదులుగా షాద్‌నగర్ ప్రాంత భౌగోళిక పరిస్థితులు, ఎయిర్‌పోర్టు సమీపం,భవిష్యత్ అభివృద్ధి అవకాశాలను పరిగణనలోకి తీసుకుని తగిన పరిశ్రమలు,అభివృద్ధి ప్రాజెక్టులను తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.

**ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలి**

సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనపై స్థానికంగా తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని ఎమ్మెల్యే శంకర్ కోరారు.ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ,భవిష్యత్ తరాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను పూర్తిగా విరమించుకోవాలని అసెంబ్లీ వేదికగా స్పష్టంచేశారు.షాద్‌నగర్ అభివృద్ధికి అడ్డంకిగా మారే డంపింగ్ యార్డ్‌కు బదులుగా ఉపాధి,పెట్టుబడులు,సాంకేతిక అభివృద్ధికి దోహదపడే కాలుష్య రహిత పరిశ్రమలను తీసుకురావాలని ఎమ్మెల్యే శంకర్ సూచించారు.

# రేవంత్ డైరెక్షన్‌లోనే అంతా జరిగింది

## : ఢిల్లీలో జాతీయ మహిళా కమిషన్‌కు సబితా ఇంద్రారెడ్డి ఫిర్యాదు

**హైదారాబాద్, సెప్టెంబరు 11(ప్రజావినికిడి):**
తెలంగాణ అసెంబ్లీ ముట్టడి సందర్భంగా బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు విచక్షణారహితంగా దాడి చేశారని ఆరోపిస్తూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఢిల్లీ వేదికగా తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆమె జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌తో పాటు జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యులకు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆమె, తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద జరిగిన ఘటనలు దేశంలోనే ఎక్కడాలేని విధంగా కౌరవసభను తలపించాయని మండిపడ్డారు.ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతిపక్షాలకు ఉంటుందని, అయితే 30 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న తమను శాసనసభ లోపలికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారని సబితా ఇంద్రారెడ్డి వాపోయారు. కనీసం మహిళా ప్రజాప్రతినిధులనైనా సభలోకి అనుమతించాలని విన్నవించినా పోలీసులు పట్టించుకోలేదని, మహిళా ఎమ్మెల్యేల జుట్టు పట్టుకుని లాగడమే కాకుండా, పురుష ఎమ్మెల్యేలను కిందపడేసి తొక్కేశారని ఆరోపించారు. ఈ తోపులాటలోనే మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి కిందపడిపోయారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యక్ష ఆదేశాలతోనే పోలీసు బలగాలు తమపై ఈ స్థాయిలో విరుచుకుపడ్డాయని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు.శాసనసభ లోపలైనా ఈ దాడిపై ప్రభుత్వం చర్చ జరుపుతుందని, సీఎం లేదా హోంమంత్రి బాధ్యత వహించి మాట్లాడతారని భావించామని, కానీ దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకపోగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపైనే ఎదురు కేసులు బనాయించారని సబిత ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# రాజ్యాంగ నిర్మాత గౌరవ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు వినతి పత్రం

## వినతి పత్రం అందజేసిన షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం నేతలు..



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
రాజ్యాంగ పరిధిలో ఉన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ ని బిఆర్ఎస్ నాయకులు అవమానించిన విషయం పైన 80 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో ఇంకా కుల అహంకారంతో దళితులను అవమానించడం దురదృష్టకరం ప్రపంచం అభివృద్ధి వైపు పరిగెడుతుంటే బిఆర్ఎస్ నాయకులు గౌరవ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ కి రాకపోగా ప్రతిపక్ష నాయకుని పాత్ర పోషించమంటే గౌరవ స్పీకర్ గడ్డం ప్రసాద్ గారిని దళితుడు అని నోటికి వచ్చిన మాటలు రాయలేని బూతులు మాట్లాడి అలాగే ఫామ్ హౌస్ కి వెళ్ళిన దళితుల నాయకులను పసుపు నీళ్ళతో శుద్ధి చేయడం పట్ల టిఆర్ఎస్ నాయకులకు మంచి బుద్ధి మంచి ఆలోచన మంచి మాటలు ప్రసాదించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి మెమోరండం ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు
ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నేతలు కరోళ్ల సురేందర్,జాంగారి రవి మాట్లాడుతూ మొన్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్సీలు తాత మధు,నవీన్ రెడ్డి పై నిరసన వ్యక్తం చేస్తూ,తాత మధును బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని, దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేస్తూ ఎర్ర వల్లి లో ఫామ్ హౌస్ వద్దకు దళితులు వచ్చారని పసుపు నీళ్లతో శుద్ధి చేయించిన కేసీఆర్ పూర్తిగా దళిత వ్యతిరేకి అని యావత్ దళిత జాతికి తెలిసిపోయింది అని షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ దళిత నేతలు తెలిపారు.
దళితులు అంటే అంత చిన్న చూపా..
ఫామ్ హౌస్ వద్దకు దళితులకు వచ్చినందుకు పసుపు నీళ్లతో శుద్ధి చేయించిన కేసీఆర్.దళితులు అంటే ఇంత ఇంత అహంకారమా అని కాంగ్రెస్ ఎస్సీ సెల్ నేతలు ప్రశ్నించారుఎర్రవల్లి లో కేసీఆర్ ఫామ్ హౌస్ వద్దకు దళితులు వచ్చారని పసుపు నీళ్లతో శుద్ధి చేసిన బీఆర్ఎస్ నేతలు మరి రేపు ఏమి మొహం పెట్టుకొని దళితుల ఓట్లు అడుగుతారు అని అన్నారు.దళిత ముఖ్య మంత్రి, దళితులకు మూడు ఎకరాల భూమి,దళితులు కి దళిత బందు ఇస్తానని అడుగు అడుగున దళితులను మోసం చేసిన దళిత ద్రోహి కెసిఆర్ అని నేతలు అన్నారు.తన ఫామ్ హౌస్ కి దళితులు వచ్చారని పసుపు నీళ్లతో శుద్ధి చేసిన దళితులు ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసిన మాజీ సీఎం కెసిఆర్,బి ఆర్ ఎస్ పార్టీ దళితులకు క్షమాపణ చెప్పాలి అని అని డిమాండ్ చేశారు కార్యక్రమం లో పాల్గొన్న, షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వాం,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ కన్వీనర్ రఘు నాయక్, సీనియర్ నాయకులు ఆగిర్యాల కృష్ణ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షు లు బాలరాజు గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు దేపల్లి కుమార స్వామి గౌడ్,కోగురి పురుషోత్తం రెడ్డి, అన్మగల్ల రమేష్,జాకరం చంద్ర శేఖర్,పట్టణ అధ్యక్షులు నల్ల మోని శ్రీధర్,



కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం,గిరిజన విభాగం అధ్యక్షుడు శ్రీను నాయక్, నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ,మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత,మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగా నర్సింహులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ టీ కరణకర్,ఎస్సీ విభాగంనేత లు బాధేపల్లి సిద్దార్థ, కరోళ్ళ సురేందర్,జాంగారి రవి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నాగి సాయిలు,బొరిగే నరేందర్,నాగిల్ల భాస్కర్, అనంతయ్య, జక్కని రవి కుమార్,మాస్టర్ ఆంజనేయులు,టౌన్ అధ్యక్షుడు సింగపగా అనిల్ కుమార్, నేతలు సింగపాగా జంగయ్య, పద్మారం అశోక్,కొత్తూరు మాజీ సర్పంచ్ జనిగే జగన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జాం గారి జంగయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిలు,దళిత సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,
దళిత ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు,ఎస్సీ సెల్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు డిటిపి &టిడి వ్యాక్సినేషన్ పై అవగాహన కార్యక్రమం





**షాద్ నగర్,(ప్రజావినికిడి):** చించోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏరియా ఆధ్వర్యంలో షాద్ నగర్ లో సబ్ సెంటర్ "సి" ఏరియా శ్రీనివాస కాలనీ లో ఎం ఎల్ హెచ్ పి వైద్యాధికారి డాక్టర్ ముస్తాకిన్ అహ్మద్ ఆధ్వర్యంలో,ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన వ్యాక్సినేషన్ కార్యక్రమంలో,డి.పి.టి అలాగే టి.డి వ్యాక్సిన్ లపై హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించి , వ్యాక్సినేషన్ ఇప్పించారు. డిటిపి..అనగా డిఫ్తీరియా, పర్టుసిస్ (కోరింత దగ్గు),టెటనస్ అంటారని అన్నారు.డిఫ్తీరియా వలన ప్రధానంగా గొంతు శాసనాళాలను ప్రభావితం చేసే తీవ్రమైన అంటూ వ్యాధి అని,పర్టు సిస్ (కోరింత దగ్గు)వలన చిన్నపిల్లల్లో తీవ్రమైన దీర్ఘకాలిక దగ్గు వస్తుంది అని,(టెటనస్)అనేది ముఖ్యంగా గాయాల ద్వారా,శరీరంలోకి ప్రవేశించే బ్యాక్టీరియా వల్ల వచ్చే తీవ్రమైన వ్యాధి అని,ఇది కండరాలు బిగుసుకుపోవడం దవడ కదలక పోవడం,తీవ్రమైన కండరాల సంకోచాలు వంటి సమస్యలకు దారి తీయవచ్చు అని హెల్త్ ఎడ్యుకేటెర్ జె శ్రీనివాసులు విద్యార్థులకు తెలియజేశారు.(డిపిటి)(టిడి)టీకాలు తీసుకోవడం వలన పైన తెలిపిన మూడు వ్యాధులను నివా నివారించవచ్చునని తెలియజేశారు.ఈ టీకా వేసిన ప్రదేశంలో కొద్దిగా నొప్పి,వాపు, ఎర్రబడటం,స్వల్ప జ్వరం రావడం జరుగుతుందని, దీనికి ఎవరు భయపడాల్సిన అవసరం లేదని, జ్వరము వస్తే ఒక పారాసిటమాలు మాత్రం వేసుకుంటే సరిపోతుందని హెల్త్ ఎడ్యుకేటెర్ జె శ్రీనివాసులు తెలియజేశారు.టెటనస్ వ్యాధి ఒక్కసారి వచ్చిన తర్వాత చికిత్స కష్టతరం కావచ్చు అని, అందువలన వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స చేయడం కంటే, ముందుగానే టీకా తీసుకుని రక్షణ పొందడం ఉత్తమమని చెప్పారు.ఐదు సంవత్సరాల వయసు గలవారికి 10 మంది విద్యార్థులకు (డిపిటి) టీకా వేశాము అని,10 సంవత్సరముల వయసు గలవారికి 16 మంది విద్యార్థులకు టీ.డీ టీకా వేశామని జె.శ్రీనివాసులు తెలియజేశారు.టీకా అనేది కేవలము ఒక ఇంజక్షన్ కాదు.. మన ఆరోగ్యానికి రక్షణ కవచం హెల్త్ ఎడ్యుకేటెర్ జె శ్రీనివాసులు విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్ ఎల్ హెచ్ పి వైద్య అధికారి డాక్టర్ ముస్తకిన్ అహ్మద్,హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు,ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ రజిత, ఉపాధ్యాయులు లక్ష్మీ దేవమ్మ ,వనజ,ధనలక్ష్మి,మాధవచారి ఏఎన్ఎంలు రమాదేవి,కవిత,ఆశాలు పాల్గొన్నారు.

# బోదునంపల్లి కంటెస్టెడ్ సర్పంచ్ శేఖర్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ లింగారెడ్డి బీఆర్ఎస్ లో చేరిక

## బీఆర్ఎస్ పార్టీ కండువ కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





**షాద్ నగర్,(ప్రజావినికిడి):** నియోజకవర్గంలోని కేశంపేట మండలం బొదునంపల్లి గ్రామ కంటెస్టెడ్ సర్పంచ్ శేఖర్ యాదవ్,అతనితోపాటు మాజీ ఉపసర్పంచ్ లింగా రెడ్డి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి షాద్ నగర్ కార్యాలయంలో శేఖర్ యాదవ్ అలాగే లింగారెడ్డికి పార్టీ కండువా కప్పి పార్టీలకు ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, షాద్ నగర్ మరియు రాష్ట్రంలో ఎగిరేది బీఆర్ఎస్ జెండానేనని రానున్న రోజుల్లో మరిన్ని చేరికలతో పార్టీ మరింత శక్తివంతంగా మారుతుందని,మళ్ళీ కేసీఆర్ ముఖ్య మంత్రి అవుతారని,కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల కాలంలో జరిగిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తెలిపారు.2024 పార్లమెంట్ ఎన్నికలకు ముందు నుండి కాంగ్రెస్ పార్టీకి పనిచేసిన వారు 2025 సర్పంచ్ ఎన్నికలలో బొదునంపల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికలలో ఇండిపెండెంట్ అభ్యర్తిగా పోటీ చేసిన అశోక్ యాదవ్ 11ఓట్ల స్వల్ప తేడాతో ఓడిపోవడంతో అప్పుడి నుండి స్తబ్దుగా ఉన్నారు.ఈ సందర్భంగా శేఖర్ యాదవ్ మాట్లాడుతూ, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ కొరకు చేస్తున్న పోరాటాలను మరియు ప్రజలలో వారికి ఉన్న ఆదరణను చూసి ఆకర్షితునై పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.అతి త్వరలో గ్రామం నుండి భారీ స్థాయిలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు చేయిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు శేఖర్ పంతులు,తాంద్ర విష్ణు వర్ధన్ రెడ్డి,యారం శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ ధాన్యం సేకరణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి..

## అదనపు కలెక్టర్ (రెవెన్యూ)చంద్రా రెడ్డి..

**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**



రాబోయే ఖరీఫ్ 2026-27 ధాన్యం సేకరణ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్‌లో ఖరీఫ్ ధాన్యం సేకరణపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అక్టోబర్ 1వ తేదీ నాటికి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేసి కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన మౌలిక వసతులు, తాగునీరు,ఇతర సౌకర్యాలను ముందుగానే ఏర్పాటు చేయాలని,కనీస మద్దతు ధర (ఎం పి ఎస్ ),ధాన్యం నాణ్యత ప్రమాణాలు, కొనుగోలు విధానానికి సంబంధించిన వివరాలను స్పష్టంగా ప్రదర్శించేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.
ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్దేశించిన 16 మౌలిక సదుపాయాల ప్రమాణాలు తప్పనిసరిగా అమలయ్యేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి సంబంధించి స్థానిక ప్రజాప్రతినిధులతో ముందస్తు సమన్వయం చేసుకొని, ప్రారంభంలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.ధాన్యం కొనుగోలు ధాన్యం సేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లయ్ అధికారి వనజాత, ఇంచార్జీ డిఎం సివిల్ సప్లయ్ స్వప్న,జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి మహమ్మద్ రియజుద్దీన్, డి.సి.సి.ఓ సుధాకర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం

**దళితుల పక్షపాతి కాంగ్రెస్**

**ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకుల కార్యకర్తల సమావేశం**

**భారీ సంఖ్యలో హాజరైన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నేతలు**

**హాజరైన కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ కన్వీనర్ పి రఘు నాయక్,మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వాం,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్.**




**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకుల కార్యకర్తల సమావేశం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు జాంగారి రవి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ కన్వీనర్ పి రఘు నాయక్,మాట్లాడుతూ
మొన్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీలు తాత మధు, నాగర్ కుంట నవీన్ రెడ్డి పై నిరసన వ్యక్తం చేస్తూ,తాత మధు ను బి ఆర్ ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని,దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేస్తూ ఎర్ర వల్లి లో ఫామ్ హౌస్ వద్దకు దళితులు వచ్చారని పసుపు నీళ్లతో శుద్ధి చేయించిన కేసీఆర్ పూర్తిగా దళిత వ్యతిరేకి అని అన్నారు.షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వం,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 1000 రోజుల ప్రజా పాలనలో,రైతులు,మహిళలు,
యువత,పేదలు, సామాన్య ప్రజల సంక్షేమం అలాగే రాష్ట్ర అభివృద్ధి కోసం అమలు చేస్తున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నేతలు , కార్యకర్తలు,ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారుకార్యక్రమం లో పాల్గొన్న, షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వాం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ కన్వీనర్ రఘు నాయక్, సీనియర్ నాయకులు ఆగిర్యాల కృష్ణ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షు లు బాలరాజు గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు దేపల్లి కుమార స్వామి గౌడ్,కోగురి పురుషోత్తం రెడ్డి, అన్మగల్ల రమేష్,జాకరం చంద్ర శేఖర్,పట్టణ అధ్యక్షులు నల్లమోని శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం,ఎస్సీ విభాగం నేతలు బాధేపల్లి సిద్దార్థ,కరోళ్ళ సురేందర్, జాంగారి రవి,గిరిజన విభాగం అధ్యక్షుడు శ్రీను నాయక్,నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ,మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత, మహిళ నేత మంజుల,మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగా నర్సింహులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ టీ.కరణకర్,సింగిల్ విండో వైస్ చైర్మన్ దుబ్బ లక్ష్మయ్య,టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సింగపాగ అనిల్ కుమార్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నాగి సాయిలు,బొరిగే నరేందర్,నాగిల్ల భాస్కర్, అనంతయ్య,జక్కని రవి కుమార్,మాస్టర్



ఆంజనేయులు,అన్నారం గ్రామ సర్పంచ్ లావణ్య రామకృష్ణ,నేతలు సింగపాగా జంగయ్య,పద్మారం అశోక్,గడ్డం జంగయ్య,చెన్నగల్ల జంగయ్య, దుర్గనీ శ్రీను,జిల్లెల్ల జంగయ్య,కొత్తూరు మాజీ సర్పంచ్ జనిగే జగన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జాంగారి జంగయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిలు,గునుగుర్తి రాజశేఖర్, భీమయ్య, రమేష్, రాము,పరంజ్యోతి,రాయ్ కల్ ఉప సర్పంచ్ యాదయ్య,చెన్న గల్లా రామకృష్ణ,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలి

**షాద్‌నగర్‌లో ఘనంగా బీజేపీ తిరంగా ర్యాలీ**

**షాద్‌నగర్,(ప్రజావినికిడి):** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో షాద్‌నగర్ చౌరస్తా నుంచి ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ విమోచన కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బీజేపీ షాద్‌నగర్ ఇన్‌చార్జ్ అందే బాబయ్య,పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.బీజేపీ నాయకులు,
కార్యకర్తలు, యువత,విద్యార్థులు, దేశభక్తులు జాతీయ జెండాలను చేతబట్టి పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. జాతీయ జెండాల రెపరెపల మధ్య సాగిన ర్యాలీ భారత్ మాతాకీ జై వందే మాతరం జై హింద్ నినాదాలతో షాద్‌నగర్‌ను మార్మోగించింది.
ఈ సందర్భంగా తెలంగాణ విమోచన కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,భారతదేశానికి ఆగస్టు 15, 1947న స్వాతంత్ర్యం లభిస్తే, హైదరాబాద్ సంస్థానానికి సెప్టెంబర్ 17, 1948న విముక్తి లభించిందన్నారునిజాం నిరంకుశ పాలన,రజాకార్ల దౌర్జన్యాలను ఎదురించి తెలంగాణ ప్రజలు,రైతులు, యువత, మహిళలు స్వేచ్ఛ కోసం అనేక త్యాగాలు చేశారని గుర్తు చేశారు.సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో అత్యంత కీలకమైన రోజని,హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన ఈ చారిత్రక ఘట్టాన్ని తెలంగాణ విమోచన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా







నిర్వహించాలని డిమాండ్ చేశారు.అమరవీరుల త్యాగాలను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.తెలంగాణ విమోచన పోరాట చరిత్రను విస్మరించడం సరికాదని,అమరవీరులకు తగిన గౌరవం కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించే వరకు బీజేపీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.బీజేపీ షాద్‌నగర్ ఇన్‌చార్జ్ అందే బాబయ్య మాట్లాడుతూ,తెలంగాణ విమోచనం కోసం పోరాడిన వీరుల త్యాగాలను నేటి తరం ఎప్పటికీ మర్చిపోకూడదన్నారు.సెప్టెంబర్ 17 చరిత్రను ప్రతి గ్రామానికి,ప్రతి విద్యార్థికి చేరేలా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ విమోచన పోరాటంలో పాల్గొన్న వీరుల చరిత్రను పాఠ్యాంశాలు, ప్రజా కార్యక్రమాల ద్వారా భావితరాలకు తెలియజేయాలని అన్నారు.పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ విమోచన పోరాటంలో అనేక మంది తమ ప్రాణాలను త్యాగం చేశారని అన్నారు.వారి త్యాగాల ఫలితంగానే నేడు ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు వారి పోరాట చరిత్రను భావితరాలకు అందించడం మనందరి బాధ్యత అన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.అమరవీరుల త్యాగాలకు గౌరవ సూచకంగా ర్యాలీలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు కొద్దిసేపు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం దేశభక్తి నినాదాలతో ర్యాలీ కొనసాగింది.ఈ కార్యక్రమంలోబీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# 22ఏ బాధితులకు అండగా బీఆర్ఎస్..

**తెలంగాణ భవన్‌లో ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని పలువురు బాధితులచే కేటీఆర్,హరీష్ రావు సమావేశం..**

**హైదరాబాద్,(ప్రజావినికిడి):**
తెలంగాణ భవన్‌లో 22ఏ బాధితులతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,హరీష్ రావు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తో నియోజకవర్గ బాధితులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఏళ్ల తరబడి కష్టపడి సంపాదించిన డబ్బుతో ప్లాట్లు కొనుగోలు చేసుకున్నప్పటికీ,వాటిని 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడంతో బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. తమ భూములు,ప్లాట్లపై హక్కులు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని,ప్రభుత్వం తక్షణమే సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని బాధితులు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రజలు తమ జీవితకాల పొదుపులతో కొనుగోలు చేసుకున్న భూములు,ప్లాట్ల విషయంలో అన్యాయం జరగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
22ఏ సమస్యపై బాధితుల తరఫున బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, బాధితులకు న్యాయం జరిగే వరకు వారి వెంట నిలబడతామని కేటీఆర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు సీనియర్ బారాస నాయకులు అలాగే 22 ఏ బాధిత కాలనీ అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు



## కొండా సురేఖకు మీనాక్షి నటరాజన్ ఫోన్!

**హైదారాబాద్,సెప్టెంబరు 11(ప్రజావినికిడి):** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ మాజీ మంత్రి కొండా సురేఖకు స్వయంగా ఫోన్ చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం తెలిసింది. ప్రస్తుతం రాష్ట్ర శాసనసభ సమావేశాలు కొనసాగుతున్న తరుణంలో, ఇన్‌ఛార్జ్ నేరుగా ఆమెతో మాట్లాడటం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని, చర్చను రేకెత్తిస్తోంది. ఈ ఫోన్ సంభాషణ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిణామాలు, పార్టీలో జరుగుతున్న తాజా పరిణామాలపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది. గతంలో తలెత్తిన కొన్ని వ్యక్తిగత అంశాలు మరియు అంతర్గత విభేదాలను పూర్తిగా పక్కనపెట్టి, భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాల్లో తిరిగి ఉత్సాహంగా, చురుగ్గా పాల్గొనాలని మీనాక్షి నటరాజన్ ఆమెకు గట్టిగా సూచించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిఫార్సు మేరకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసిన విషయం విదితమే. ఆ తర్వాత జరుగుతున్న ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలకు ఆమె హాజరుకాకపోవడం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు ఇన్‌ఛార్జ్ స్వయంగా రంగంలోకి దిగి ఆమెతో మాట్లాడినట్లు తెలుస్తోంది.

# షాద్‌నగర్ రాజకీయాల్లో నవీన్ కుమార్ రెడ్డి హవా..!

**తింటే గారలే తినాలి..వింటే నవీన్ రెడ్డి చర్చలే వినాలి.. అన్నట్టు ఉంది ప్రస్తుతం షాద్ నగర్ నియోజకవర్గ పరిస్థితి..**

**షాద్‌నగర్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి..**

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
షాద్‌నగర్ నియోజకవర్గ రాజకీయాల్లో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి పేరు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. తనదైన శైలిలో రాజకీయ సమీకరణాలను అంచనా వేస్తూ, నియోజకవర్గంలో క్రియాశీలకంగా ముందుకు సాగుతున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.

















### పులి కాదు వేటగాడు!

రాజకీయ ప్రత్యర్థులకు దీటుగా వ్యూహాలు రచిస్తూ,తనను నమ్ముకున్న కార్యకర్తలకు అండగా నిలుస్తున్న నాయకుడిగా నవీన్ కుమార్ రెడ్డి తన అనుచరుల్లో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారని ఆయన వర్గాలు చెబుతున్నాయి.ప్రస్తుత,మాజీ రాజకీయ నాయకులు ఆయన రాజకీయ ఎదుగుదలను అడ్డుకునేందుకు ఒక్కటవుతున్నారా?అనే గుసగుసలు కూడా షాద్‌నగర్ రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి.

### అయితే అసలు ప్రశ్న ఒక్కటే

రాబోయే శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున పోటీ చేయడానికి నవీన్ కుమార్ రెడ్డి సరైన వ్యక్తి అని పార్టీ అధిష్ఠానం భావిస్తోందా..

### సర్పంచ్ ఎన్నికల్లో 100కు పైగా స్థానాల్లో ప్రభావం

స్థానిక సంస్థల ఎన్నికల్లో తన అనుచరులకు అండగా నిలుస్తూ,100కు పైగా గ్రామాల్లో అభ్యర్థుల విజయానికి నవీన్ కుమార్ రెడ్డి కీలకంగా పనిచేశారని ఆయన వర్గాలు పేర్కొంటున్నాయి
అంతేకాకుండా,ఎమ్మెల్యే సొంత గ్రామంలోనే తన అనుచరుడిని సర్పంచ్‌గా గెలిపించుకోవడం కూడా రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

### మున్సిపల్ ఎన్నికల్లోనూ కీలక పాత్ర

మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి కూడా నవీన్ కుమార్ రెడ్డి కీలకంగా పనిచేశారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

### రాజకీయ సమీకరణాల్లో నవీన్ రెడ్డి ముద్ర

వివిధ పార్టీలకు చెందిన కొంతమంది స్థానిక నాయకులు భవిష్యత్తులో బీఆర్ఎస్‌లో చేరే అవకాశాలపై రాజకీయ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది.
ఇది నిజమైతే షాద్‌నగర్‌లో బీఆర్ఎస్ రాజకీయ సమీకరణాలు మరింత బలపడే అవకాశం ఉందనేఅభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### అభివృద్ధి కార్యక్రమాల్లో ముందడుగు

తన వ్యక్తిగత నిధులతో గ్రామపంచాయతీల్లో విద్యుత్ దీపాలు,నీటి బోర్లు ఏర్పాటు చేయడంతో పాటు ఆలయాల అభివృద్ధికి సహకరిస్తున్నారుఅలాగే పేదలకు వైద్య సహాయం, ఆరోగ్య సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ,వివిధ అవసరాల్లో అండగా నిలుస్తున్నారు.

### యువతలో (జన్,జి) పెరుగుతున్న ఆదరణ

నవీన్ కుమార్ రెడ్డికి యువతలో మంచి ఆదరణ పెరుగుతోందనే చర్చ ఉంది. సామాజిక మాధ్యమాలతో పాటు స్థానిక రాజకీయ చర్చల్లోనూ ఆయన పేరు తరచుగా వినిపిస్తోంది.
రాబోయే శాసనసభ ఎన్నికల్లో నవీన్ కుమార్ రెడ్డి పోటీ చేసే అవకాశాలపై షాద్‌నగర్ నియోజకవర్గంలో ఇప్పటి నుంచే రాజకీయ చర్చ మొదలైంది.
అయితే పార్టీ అధిష్ఠానం నుంచి అధికారిక ప్రకటన ఏ విధంగా ఉంటుందో వేచి వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఫలించిన నలుగురు జర్నలిస్టుల శ్రమ..

## అనలాగ్ (కల్తీ) పనీర్ కు అడ్డుకట్ట.. గెజిట్ విడుదల..

**కల్తీ పన్నీర్ దందాపై వరుస కథనాలు, అధికారుల దృష్టికి అక్రమ సరఫరా కేంద్రాలు..**

**సికింద్రాబాద్ నుంచి తిరుమలగిరి, కుషాయిగూడ, హబ్సిగూడ, మేడిపల్లి వరకు వెలుగులోకి తెచ్చిన వ్యవహారం..**

**ప్రభుత్వం స్పందించడంతో కల్తీ పన్నీర్‌పై కఠిన చర్యలు..**

**కల్తీ పన్నీర్ వ్యవహారంలో ప్రభుత్వం స్పందించడంపై జర్నలిస్టుల హర్షం..**

**హైదరాబాద్,(ప్రజావినికిడి):**
ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న కల్తీ పన్నీర్ వ్యవహారాన్ని వెలుగులోకి తీసుకురావడంలో నలుగురు జర్నలిస్టుల కృషి ఫలించింది.గౌటి రామకృష్ణ,బొడికె వాణి,గంగి కృష్ణ, సతీష్‌లు కలిసి కల్తీ పన్నీర్ తయారీ, ప్యాకింగ్, సరఫరాకు సంబంధించిన పలు అంశాలను పరిశోధనాత్మక కథనాల ద్వారా ప్రజల ముందుకు తీసుకువచ్చారు. పలు ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ విక్రయాలు, సరఫరా తీరును సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి దాడులు జరిగేలా సమాచారం అందించారు.

### అధికార యంత్రాంగాన్ని కదిలించిన కథనాలు..

సికింద్రాబాద్, తిరుమలగిరి, మేడిపల్లి, హబ్సిగూడ తదితర ప్రాంతాల్లో కల్తీ పన్నీర్ విక్రయాలు, సరఫరాపై సమాచారం సేకరించిన జర్నలిస్టులు సంబంధిత పోలీసు, ఫుడ్ సేఫ్టీ అధికారులకు వివరాలు అందించినట్లు తెలిపారు. ఎక్కడ తయారు చేస్తున్నారు.? ఎక్కడ ప్యాకింగ్ చేస్తున్నారు.?



జర్నలిస్టుపై దాడి చేస్తున్న దృశ్యం

ఏ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు.? అనే అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా హబ్సిగూడ వీధి నంబర్ 8లో రోడ్డుపైనే పన్నీర్ ప్యాకింగ్ చేస్తున్నారన్న సమాచారాన్ని కూడా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు నలుగురు జర్నలిస్టులు పేర్కొన్నారు. అయితే సకాలంలో స్పందన లేకపోవడంతో పరిస్థితి మరింత తీవ్రమైందని కల్తీ పన్నీర్ మాఫియా సభ్యులు తమ అక్రమ దందాను అడ్డుకుంటున్నారని జర్నలిస్టులపైనే దాడులు చేశారని పేర్కొన్నారు.

### ప్రభుత్వం సీరియస్..కల్తీకి చెక్

కల్తీ ఆహార పదార్థాలపై వస్తున్న ఫిర్యాదులు, మీడియా కథనాల నేపథ్యంలో పోలీసు,ఫుడ్ సేఫ్టీ యంత్రాంగం వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకోవాల్సిన పరిస్థితి



మహిళ జర్నలిస్టు నుండి దౌర్జన్యంగా ఫోన్ లాక్కున్న దృశ్యం

ఏర్పడిందని వారు తెలిపారు. ఉన్నతాధికారుల దృష్టికి విషయం వెళ్లడంతో కల్తీ పన్నీర్ సరఫరాపై చర్యలు ముమ్మరమయ్యాయని పేర్కొన్నారు.
కల్తీ పన్నీర్‌పై నియంత్రణకు ప్రభుత్వం స్థాయిలో చర్యలు చేపట్టడం ప్రజా ఆరోగ్య పరిరక్షణలో కీలక పరిణామమని గౌటి రామకృష్ణ, బొడికే వాణి, గంగి కృష్ణ,సతీష్ జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు.కల్తీ పన్నీర్ సరఫరాకు అడ్డుకట్ట వేయడంలో అధికార యంత్రాంగం మరింత కఠినంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.

### కల్తీని ప్రశ్నిస్తే జర్నలిస్టులపైనే కేసులా.?

ఒకవైపు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఆ నలుగురు జర్నలిస్టులు కల్తీ ఆహారంపై వరుస కథనాలు రాయడంతో పాటు, అధికారులకు సమాచారం




మహిళా జర్నలిస్టుపై దాడికి తెగపడ్డ దృశ్యం

అందిస్తుంటే, మరోవైపు తమపైనే కేసులు నమోదు కావడం బాధాకరమని నలుగురు జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేశారు. హబ్సిగూడ వీధి నెంబర్ 8 లో కల్తీ పన్నీర్ సరఫరా, రోడ్డు పక్కన ప్యాకింగ్ జరుగుతోందన్న సమాచారాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలోనే కల్తీ పన్నీర్ సరఫరాదారుల విషయాలను తీసుకువచ్చి జర్నలిస్టుల పైననే దాడులు చేయడంతో పాటు ఆర్థిక రాజకీయ బలాన్ని ఉపయోగించి తమపై కేసులు నమోదయ్యాయని వారు పేర్కొన్నారు.
కల్తీ వ్యవహారాన్ని ప్రశ్నించాల్సిన ఓయూ పోలీసులు జర్నలిస్టులపై కేసులు నమోదు చేయడం పట్ల ప్రజల్లోనూ చర్చ జరుగుతోందని వారు పేర్కొన్నారు.కల్తీ పన్నీర్ మాఫియా సభ్యులు జర్నలిస్టులపై దాడి చేయడం మహిళా జర్నలిస్ట్ అని చూడకుండా ఆమెపై దాడి చేయడంతో పాటు అసభ్య పదజాలాలతో దూషించి బలవంతంగా ఫోన్ లాక్కోవడం జరిగిందని,ఆ వీడియోలు సోషల్ మీడియాలో ప్రచారం కావడంతో పోలీసు ఉన్నత అధికారులు సైతం ఆ వీడియోలని చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. జర్నలిస్టులపైనే దాడి చేసి వారిపైనే కేసులు పెట్టించారు అంటే ఇక కల్తీ పన్నీర్ మాఫియా బలం ఎంత గట్టిగా ఉందో ఉన్నత అధికారులకే తెలియాలి. అయితే ఈ వ్యవహారంపై సంబంధిత పోలీసు అధికారుల వివరణ కూడా వెలుగులోకి రావాల్సిన అవసరం ఉంది.

### కేసులు పెట్టినా..ప్రజా ఆరోగ్య పోరాటం ఆగదు

కల్తీ పన్నీర్ వ్యవహారం వెలుగులోకి రావడంతో పోలీసు



O/o Commissioner, Telangana
Standards Authority for Food and
Essential drugs (TG SAFE)

No. 07/FSS/TG SAFE/2026 Dated: 11.09.2026

// PRESS NOTE //

Sub: Food Safety and Standards Act, 2006 – Prohibition of manufacture, processing, storage, distribution, transportation and sale of analogue /non-dairy paneer being manufactured, stored, distributed or sold as "Paneer" or otherwise – Order Notified in official gazette – Issued.

>>> <<<

It is to inform that In exercise of the powers conferred under clause (a) of Sub-section (2) of Section 30 of Food Safety and Standards Act, 2006 and in the interest of public health, Commissioner of Food Safety, Telangana State issued orders prohibiting the manufacture, processing, packing, storage, distribution and sale of non-dairy/artificial paneer/analogue paneer in any form throughout the State of Telangana for a period of one year with immediate effect from 10.09.2026. The order is notified in the official gazette bearing No 807 Dated 10.09.2026

The copy of the gazette notification is enclosed herewith. Hence, the same may be published in the Print and electronic Media for dissemination of information to the general public.

Sd/-
Commissioner
Telangana Standards Authority
for Food and Essential drugs (TG SAFE)

Copy submitted to:-
The Peshi of Commissioner, Telangana Standards Authority for Food and Essential drugs



ఉన్నతాధికారులు,ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవడంపై గౌటీ రామకృష్ణ, బొడికే వాణి, గంగి కృష్ణ,సతీష్ జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.ప్రజల ఆరోగ్యం కోసం తాము చేసిన కృషికి ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించడం సంతోషకరమని తెలిపారు.అయితే కల్తీని వెలుగులోకి తీసుకొచ్చిన జర్నలిస్టులను అధికారులు ఇబ్బందులకు గురిచేసే పరిస్థితులు ఏర్పడటం బాధాకరమన్నారు.పోలీసు శాఖ, ఫుడ్ సేఫ్టీ అధికారులు సహకరిస్తే భవిష్యత్తులో మరిన్ని కల్తీ ఆహార కేంద్రాలను వెలుగులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. కల్తీ ఆహారంపై పోరాటం ఒక్క శాఖ బాధ్యత కాదని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు మీడియా, పోలీసు,ఫుడ్ సేఫ్టీ,ప్రభుత్వం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంది. కల్తీ దందా వెనుక ఎవరున్నా, ఎంతటి పలుకుబడి ఉన్నా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# ఐసీసీ నుంచి వైదొలగండి.. నాటో దేశాలకు అమెరికా సూచన

**సెప్టెంబర్ 11(ప్రజావినికిడి):**
అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసీసీ) నుంచి వైదొలగాలని అమెరికా తన నాటో మిత్రదేశాలను కోరింది. ఈ ఏడాది జులైలో బ్రసెల్స్‌లో 32 నాటో దేశాల రాయబారులతో రహస్యంగా నిర్వహించిన సమావేశంలో అమెరికా ఈ డిమాండ్‌ను తెరపైకి తెచ్చినట్లు తాజాగా వెల్లడైంది.అమెరికా రాయబారి మాథ్యూ జార్జ్ ఈ సమావేశంలో మాట్లాడుతూ, ఐసీసీ వల్ల మిత్రదేశాలకు ఎదురయ్యే ముప్పును విశ్లేషించాలని, ఆ సంస్థకు మద్దతును నిలిపివేయాలని కోరారు. ఐసీసీ చర్యలను విమర్శిస్తూ, ఈ ధోరణికి ముగింపు పలకాలని ఆయన సూచించారు. ఐసీసీ ప్రాధాన్యతను క్రమంగా తగ్గించేందుకు అమెరికా ప్రణాళికలు రచిస్తోందని, తమ ప్రతిపాదనకు ఏయే



దేశాలు మద్దతుగా నిలుస్తాయనే విషయాన్ని వాషింగ్టన్ నిశితంగా గమనిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు.అయితే, అమెరికా పిలుపును ఫ్రాన్స్, నెదర్లాండ్స్ వంటి దేశాలు వ్యతిరేకించాయి. తాము ఐసీసీకి మద్దతుగా నిలుస్తామని ఆ దేశాలు బహిరంగంగానే ప్రకటించాయి. మరోవైపు, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మాట్లాడుతూ, ఐసీసీ మద్దతుదారులు అంతర్జాతీయ చట్టాలను దుర్వినియోగం చేస్తూ ఇతర దేశాల సార్వభౌమాధికారంలో జోక్యం చేసుకుంటున్నారని ఆరోపించారు. తమ అధికార పరిధిని పరిమితం చేసే ప్రయత్నాలు జరిగితే తీవ్రంగా స్పందిస్తామని ఆయన హెచ్చరించారు.నరమేధం, యుద్ధ నేరాల వంటి తీవ్రమైన అంతర్జాతీయ నేరాలకు పాల్పడిన వ్యక్తులను విచారించేందుకు 2002లో ఐసీసీని స్థాపించారు. నాటో కూటమికి ఈ కోర్టులో నేరుగా సభ్యత్వం లేకపోయినప్పటికీ, అమెరికా, టర్కీ మినహా మిగిలిన అన్ని నాటో సభ్యదేశాలు ఇందులో భాగస్వాములుగా కొనసాగుతున్నాయి.

# ఐఆర్‌సీటీసీ ఆల్ టైమ్ రికార్డ్..

## ఒక్కరోజే 20 లక్షలకు పైగా టికెట్ల బుకింగ్!

**సెప్టెంబర్ 11(ప్రజావినికిడి):**
3 కోట్లకు పైగా ఫేక్ యూజర్ ఐడీల డియాక్టివేషన్
పండుగల సీజన్ సమీపిస్తుండటంతో రైలు టికెట్లకు డిమాండ్ భారీగా పెరిగింది. ఈ నేపథ్యంలో ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ) తన చరిత్రలోనే సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ నెల 7వ తేదీన ఒక్కరోజే 20 లక్షలకు పైగా టికెట్లను బుక్ చేసి ఆల్ టైమ్ రికార్డు నెలకొల్పింది. ఐఆర్‌సీటీసీ చరిత్రలో రోజువారీ బుకింగ్‌ల సంఖ్య 20 లక్షల మార్కును దాటడం ఇదే మొదటిసారి కావడం విశేషం.
ఐఆర్‌సీటీసీ వెల్లడించిన వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 7న ఒకేరోజులో మొత్తం 20,06,353 టికెట్లు బుక్ అయ్యాయి. ఆ మరుసటి రోజు, సెప్టెంబర్ 8న కూడా రద్దీ కొనసాగి, 19,50,699 టికెట్లు బుక్ అయ్యాయి. గతేడాది పండుగ సీజన్‌లో నమోదైన అత్యధిక సింగిల్-డే బుకింగ్ (18,40,203) కంటే ఇది 6 శాతం అధికం. ప్రస్తుతం రైల్వే రిజర్వ్‌డ్ టికెట్లలో దాదాపు 89 శాతం ఆన్‌లైన్‌లోనే బుక్ అవుతున్నాయని, ఈ భారీ




ట్రాఫిక్‌ను తట్టుకునేలా సాంకేతిక వ్యవస్థను బలోపేతం చేశామని ఐఆర్‌సీటీసీ తెలిపింది.
భారీగా పెరిగిన ఈ ట్రాఫిక్‌ను సమర్థంగా నిర్వహించేందుకు ఐఆర్‌సీటీసీ ఇటీవల కీలక మార్పులు చేసింది. ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ వ్యవస్థ సామర్థ్యాన్ని దాదాపు రెట్టింపు చేస్తూ కొత్త సర్వర్లను ఏర్పాటు చేసింది. అంతేగాక 2026 జులై 15న సరికొత్త వెబ్‌సైట్, యూజర్ ఇంటర్‌ఫేస్‌ను ప్రారంభించింది. ఈ కొత్త వెబ్‌సైట్‌లో ప్రయాణికులు వివిధ తరగతుల్లో సీట్ల లభ్యతను ఒకే స్క్రీన్‌పై చూసుకునే వెసులుబాటు కల్పించారు.
సాంకేతిక అప్‌గ్రేడ్‌లతో పాటు మోసపూరిత బుకింగ్‌లు, బాట్‌ల వాడకంపై ఐఆర్‌సీటీసీ ఉక్కుపాదం మోపింది. ఇందుకోసం ప్రవేశపెట్టిన యాంటీ-బాట్ సిస్టమ్ ద్వారా అనుమానాస్పద బాట్ ట్రాఫిక్‌ను 55-65 శాతం తగ్గించగలిగినట్లు సంస్థ వెల్లడించింది. అలాగే, బుకింగ్ విండో తెరుచుకున్న మొదటి 10 నిమిషాల పాటు (ఉదయం 8 నుంచి 8:10 వరకు) అధీకృత ఏజెంట్లు టికెట్లు బుక్ చేయకుండా నిబంధన విధించింది. రిజర్వేషన్ విండో ఓపెన్ అయినప్పుడు టికెట్లు బుక్ చేసే యూజర్లకు ఆధార్ వెరిఫికేషన్‌ను కూడా తప్పనిసరి చేసింది.
ఈ చర్యల్లో భాగంగా మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడుతున్న 3.04 కోట్ల యూజర్ ఐడీలను డియాక్టివేట్ చేసినట్లు, మరో 6.33 కోట్ల ఐడీలను రీ-వెరిఫికేషన్ కోసం ఫ్లాగ్ చేసినట్లు ఐఆర్‌సీటీసీ స్పష్టం చేసింది. ఇంత భారీ స్థాయిలో రికార్డు బుకింగ్‌లు జరిగినప్పటికీ, కొత్త ఆన్‌లైన్ వ్యవస్థలో ఎటువంటి పెద్ద అంతరాయాలు కలగలేదని పేర్కొంది.

# ఏఐతో ఉగ్ర ప్రచారం..

## భారత్‌లో యువతకు గాలం వేస్తున్న ఐసిస్?

**సెప్టెంబర్ 11 (గుడివాడ మెయిల్):**
ఐసిస్, అల్-ఖైదా వంటి భయానక ఉగ్రవాద సంస్థలు తమ పంథాను పూర్తిగా మార్చుకున్నాయి. భౌతిక దాడుల స్థానంలో భావజాల వ్యాప్తి, రాడికలైజేషన్‌ను ప్రధాన అస్త్రంగా ఎంచుకున్నాయి. ఈ ప్రమాదకర వ్యూహాన్ని అమలు చేసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను విస్తృతంగా ఉపయోగించుకుంటున్నాయని ఐక్యరాజ్యసమితి (ఐరాస) నివేదిక హెచ్చరించింది. ముఖ్యంగా భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా మహిళలు, చిన్నారులను లక్ష్యంగా చేసుకుని వారిని తీవ్రవాద భావజాలం వైపు ఆకర్షిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది.ఐక్యరాజ్యసమితికి చెందిన 'కౌంటర్-టెర్రరిజం కమిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరేట్' (సీటీఈడీ) విడుదల చేసిన తాజా నివేదికలో ఈ సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఉగ్రవాద సంస్థలు ఏఐ, ముఖ్యంగా జెనరేటివ్ ఏఐ సహాయంతో వివిధ వర్గాలకు అనుగుణంగా ప్రచార కంటెంట్‌ను వేగంగా రూపొందిస్తున్నాయని తెలిపింది.
పురుషులు, మహిళలు, యువతులు, యువకులు,



చిన్నారులు.. ఇలా ప్రతి ఒక్కరి మానసిక స్థితికి తగ్గట్టుగా సందేశాలను తయారుచేసి, వాటిని వేగంగా వ్యాప్తి చేస్తున్నాయని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతిచోటా ఇస్లామిక్ రాజ్యాన్ని స్థాపించాలనే లక్ష్యంతోనే ఈ ప్రచారాన్ని ఉద్ధృతం చేశాయని వివరించింది.
భారత ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) అధికారులు కూడా ఈ పరిణామాలను ధ్రువీకరిస్తున్నారు. భారత్‌లో ఐసిస్, అల్-ఖైదా సంస్థలు ఏఐని ఉపయోగించి మహిళలు, చిన్నారులను ప్రత్యేకంగా లక్ష్యం చేసుకున్నాయని ఓ అధికారి తెలిపారు. చిన్న వయసులోనే పిల్లల బలహీనతలను ఆసరాగా చేసుకుని, వారిలో తీవ్రవాద భావజాలాన్ని నింపి భవిష్యత్తుకు సిద్ధం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.
అమ్మాయిలను, యువతులను ఆకర్షించేందుకు రక్షణ, గుర్తింపు వంటి అంశాలను వాడుకుంటుండగా.. అబ్బాయిలను హింస ద్వారానే శక్తి, గౌరవం లభిస్తాయనే పద్ధతిలో రెచ్చగొడుతున్నారని ఐరాస నివేదిక స్పష్టం చేసింది.ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో ఈ ఏఐ ఆధారిత ప్రచార నమూనాను ఐసిస్ విజయవంతంగా ఉపయోగిస్తోందని, నిఘా వర్గాలు గుర్తించాయి. ఇలా భావజాల వ్యాప్తికి గురైన వారు నేరుగా దాడులకు పాల్పడకుండా నిశ్శబ్దంగా తమ పనిని చేసుకుపోతుండటంతో వీరిని గుర్తించడం కష్టంగా మారుతోందని అధికారులు చెబుతున్నారు. భవిష్యత్తులో లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ వంటి ఇతర ఉగ్రవాద సంస్థలు కూడా ఇదే పంథాను అనుసరించే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# స్టూడెంట్ వీసాలపై ఆస్ట్రేలియా ఉక్కుపాదం..

## భారతీయులకు భారీగా తిరస్కరణలు!

**సెప్టెంబర్ 11(ప్రజావినికిడి):**
ఆస్ట్రేలియాలో ఉన్నత విద్య అభ్యసించాలనుకుంటున్న విదేశీ విద్యార్థులకు, ముఖ్యంగా భారతీయులకు గట్టి ఎదురుదెబ్బ తగులుతోంది. ఆ దేశ ప్రభుత్వం విద్యార్థి వీసాల జారీలో కఠిన వైఖరి అవలంబిస్తుండటంతో వీసా తిరస్కరణల సంఖ్య గత పదేళ్లలో ఎన్నడూ లేనంత గరిష్ఠ స్థాయికి చేరింది. ఏబీసీ న్యూస్ వెల్లడించిన అధికారిక గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది జూన్ నాటికి ఆస్ట్రేలియా విద్యార్థి వీసాల తిరస్కరణ రేటు 24.2 శాతంగా నమోదైంది. సరిగ్గా పదేళ్ల క్రితం, అంటే 2016 జూన్‌లో ఈ రేటు కేవలం 7.9 శాతం మాత్రమే ఉండటం గమనార్హం.ఈ కఠిన నిబంధనల ప్రభావం భారత్, నేపాల్ దేశాల విద్యార్థులపై తీవ్రంగా పడుతోంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో నేపాల్ నుంచి వచ్చిన దరఖాస్తుల్లో 51శాతానికి పైగా తిరస్కరణకు గురికాగా, భారతీయ విద్యార్థుల విషయంలో ఈ రేటు 40 శాతానికి పైగా ఉంది. ఇదే సమయంలో చైనా విద్యార్థుల వీసా తిరస్కరణ రేటు కేవలం 5.8 శాతంగానే ఉండటం ఇక్కడి పరిస్థితుల తీవ్రతను తెలియజేస్తోంది. దీంతో ఆస్ట్రేలియాలో చదువుకోవాలనే




భారతీయ విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లినట్లవుతోంది.

**'జెన్యూన్ స్టూడెంట్' నిబంధనే కీలకం**

వీసాల తిరస్కరణకు ప్రధాన కారణంగా ఆస్ట్రేలియా హోం వ్యవహారాల శాఖ 'జెన్యూన్ స్టూడెంట్' (+వఅబఱఅవ ర్‌బఎవత్) నిబంధనను చూపిస్తోంది. దీని ప్రకారం, దరఖాస్తు చేసుకున్న విద్యార్థి నిజంగా చదువుకోవడానికే వస్తున్నాడా లేదా అని అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. కేవలం ఆస్ట్రేలియా విద్యా వ్యవస్థ బాగుంటుందని సాధారణ కారణాలు చెబితే సరిపోదు. దరఖాస్తుదారుడు ఎంచుకున్న కోర్సుకు, అతని గత విద్యా నేపథ్యం, ఉద్యోగానుభవం, వ్యక్తిగత పరిస్థితులు, భవిష్యత్ కెరీర్ ప్రణాళికలకు మధ్య స్పష్టమైన సంబంధం ఉందని నిరూపించుకోవాలి. ఈ విషయాలపై సంతృప్తికరమైన వివరణ ఇవ్వడంలో విఫలమైన దరఖాస్తులను తిరస్కరిస్తున్నారు. జాతీయత ఆధారంగా కాకుండా, ప్రతి దరఖాస్తును వ్యక్తిగతంగా, మైగ్రేషన్ నిబంధనల ప్రకారమే పరిశీలిస్తున్నట్లు ప్రభుత్వం చెబుతోంది.

**తిరస్కరణకు గురైతే ఏం చేయాలి?**

ఒకవేళ వీసా తిరస్కరణకు గురైతే, ఆందోళన చెందకుండా కొన్ని కీలక విషయాలపై దృష్టి పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. ముందుగా హోం శాఖ పంపిన తిరస్కరణ లేఖను జాగ్రత్తగా చదవాలి. ఏయే కారణాలతో వీసాను నిరాకరించారో, ఏయే పత్రాలను పరిగణనలోకి తీసుకున్నారో అందులో స్పష్టంగా ఉంటుంది. కొందరు అభ్యర్థులకు అడ్మినిస్ట్రేటివ్ రివ్యూ ట్రిబ్యునల్ (ఏఆర్‌టీ) ద్వారా సమీక్షకు వెళ్లే అవకాశం ఉంటుంది.
అయితే, చాలా సందర్భాల్లో వ్యక్తిగత విచారణ లేకుండానే నిర్ణయాలు వెలువడుతున్నాయి. మరో మార్గంగా, కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చు. కానీ, అలా చేసే ముందు మొదటిసారి తిరస్కరణకు గల కారణాలను సరిదిద్దుకోవడం తప్పనిసరి. ఈ ప్రక్రియ సంక్లిష్టంగా ఉంటుంది కాబట్టి, అర్హత కలిగిన ఇమ్మిగ్రేషన్ నిపుణుల సలహా తీసుకోవడం అత్యంత శ్రేయస్కరం.

# టీటీడీ స్కూళ్లలో తన ఇద్దరు కుమారులు..

## ఐఏఎస్ అధికారి గోపీనాథ్ స్ఫూర్తిదాయక నిర్ణయం



**అమరావతి సెప్టెంబర్ 11(ప్రజావినికిడి):**
ఉన్నత హోదాలో ఉన్న అధికారులు తమ పిల్లలను ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చదివించడం సాధారణంగా కనిపిస్తుంటుంది. కానీ, దీనికి భిన్నంగా టీటీడీ జేఈవో, ఐఏఎస్ అధికారి ప్రభల గోపీనాథ్ ఆదర్శనీయమైన నిర్ణయం తీసుకున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న తన ఇద్దరు కుమారులను టీటీడీ ఆధ్వర్యంలోని పాఠశాలల్లో చేర్పించి అందరి దృష్టిని ఆకర్షించారు.
వివరాల్లోకి వెళితే.. గ్రూప్-1 అధికారిగా సర్వీసులో చేరి ఐఏఎస్ హోదా పొందిన ప్రభల గోపీనాథ్, గత ఆగస్టు నెలలోనే టీటీడీ జేఈవో (వైద్యం, విద్య)గా బాధ్యతలు చేపట్టారు. తాజాగా ఆయన తన పెద్ద కుమారుడు ఆనంద్ మహిత్‌ను తిరుపతిలోని ఎస్‌జీఎస్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతిలో, చిన్న కుమారుడు నాగ అనీష్ అగస్త్రను ఎస్వీ ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతిలో చేర్పించారు. తాను బాధ్యతలు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై నమ్మకంతోనే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టమవుతోంది. అంతేకాకుండా గోపీనాథ్ సతీమణి ప్రతిరోజూ స్వయంగా పిల్లలను పాఠశాలకు తీసుకెళ్లి, సాయంత్రం తిరిగి ఇంటికి తీసుకువస్తున్నారు. ప్రభుత్వ, ట్రస్ట్ ఆధ్వర్యంలోని విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందనే బలమైన సందేశాన్ని తన చర్య ద్వారా చాటిచెప్పిన జేఈవో గోపీనాథ్‌పై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఆయన నిర్ణయం ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# దేశంలో విద్యుత్ వినియోగంలో భారీ జంప్..

## పదేళ్లలో రెట్టింపైన డిమాండ్

**సెప్టెంబర్ 11(ప్రజావినికిడి):**
దేశంలో విద్యుత్ అవసరాలు భారీగా పెరుగుతున్నాయి. పదేళ్లలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ దాదాపు రెట్టింపైంది. 2013-14లో 135.9 గిగావాట్లుగా ఉన్న పీక్ డిమాండ్ 2026 మే 21న రికార్డు స్థాయిలో 270.8 గిగావాట్లకు చేరింది.ఇళ్లలో విద్యుత్ వినియోగం పెరగడం, పరిశ్రమలు విస్తరించడం, వ్యాపార కార్యకలాపాలు ఊపందుకోవడం దీనికి ప్రధాన కారణాలని కేంద్రం శుక్రవారం తెలిపింది. పెరుగుతున్న డిమాండ్‌కు



అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని కూడా దేశం భారీగా పెంచింది.2014 మార్చిలో 249 గిగావాట్లుగా ఉన్న మొత్తం విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 2026 జులై నాటికి 552 గిగావాట్లకు చేరింది. దీంతో ప్రస్తుత అవసరాలను తీర్చడంతో పాటు భవిష్యత్తులో పెరగనున్న డిమాండ్‌ను ఎదుర్కొనే సామర్థ్యం పెరిగింది.విద్యుత్ సరఫరా వ్యవస్థ కూడా గణనీయంగా విస్తరించింది. 2014 ఏప్రిల్‌లో 2,91,336 సర్క్యూట్ కిలోమీటర్లుగా ఉన్న ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్ 2026 జులై నాటికి 5,10,594 సర్క్యూట్ కిలోమీటర్లకు చేరింది. దీంతో దేశవ్యాప్తంగా విద్యుత్‌ను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి సరఫరా చేయడం మరింత సులభమైంది.ఇదే సమయంలో పునరుత్పాదక ఇంధన రంగంలోనూ భారత్ వేగంగా ముందుకెళ్తోంది. ఐఆర్ఈఎన్ఏ విడుదల చేసిన 'రిన్యూవబుల్ ఎనర్జీ స్టాటిస్టిక్స్ 2026' ప్రకారం పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యంలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉంది.2026 మార్చి 31 నాటికి దేశంలో మొత్తం శిలాజేతర విద్యుత్ సామర్థ్యం 283.46 గిగావాట్లుగా ఉంది. ఇందులో 274.68 గిగావాట్లు పునరుత్పాదక ఇంధనం, 8.78 గిగావాట్లు అణు విద్యుత్ సామర్థ్యం. 2025-26లో రికార్డు స్థాయిలో 55.3 గిగావాట్ల శిలాజేతర సామర్థ్యం అదనంగా చేరింది.
2025 జూన్‌లో భారత్ కీలక మైలురాయిని అందుకుంది. దేశంలో మొత్తం స్థాపిత విద్యుత్ సామర్థ్యంలో శిలాజేతర ఇంధనాల వాటా 50 శాతానికి చేరింది. దీంతో 2030 నాటికి చేరుకోవాల్సిన పారిస్ ఒప్పంద లక్ష్యాన్ని భారత్ ఐదేళ్లు ముందుగానే సాధించింది.ద

# సోషల్ మీడియాలో 80ల ట్రెండ్..

## బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఏఐ ఫోటోల వార్




**సెప్టెంబర్ 11(ప్రజావినికిడి):**
సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ అవుతున్న '1980ల ఏఐ ఫొటో ట్రెండ్' భారతీయ జనతా పార్టీ (బీజేపీ), కాంగ్రెస్ మధ్య తీవ్రస్థాయి మీమ్ యుద్ధానికి దారితీసింది. ఈ వివాదంలోకి కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీని లాగడంతో రాజకీయ దుమారం రేగింది.
ఈ వివాదం కాంగ్రెస్ కేరళ యూనిట్ షేర్ చేసిన ఒక ఏఐ-జనరేటెడ్ చిత్రంతో మొదలైంది. 1980ల నాటి గుజరాత్ వీధి అంటూ క్యాప్షన్ జోడించి, మారుతి సుజుకి ఓమ్ని వ్యాన్ ముందు సీట్లో ఒక వ్యక్తి కూర్చుని ఉన్న ఫొటోను పోస్ట్ చేసింది. 80లలో భారత మార్కెట్లోకి వచ్చిన ఈ వ్యాన్‌ను బాలీవుడ్ సినిమాల్లో తరచూ కిడ్నాపులకు వాడే వాహనంగా చూపేవారు. ఈ నేపథ్యంలోనే దీన్ని 'కిడ్నాపింగ్ వ్యాన్' మీమ్‌గా అభివర్ణిస్తారు. దీని ద్వారా కాంగ్రెస్ గుజరాత్‌ను రాజకీయంగా లక్ష్యం చేసుకుందని విశ్లేషణలు వెలువడ్డాయి.కాంగ్రెస్ పోస్టుకు బీజేపీ తీవ్రంగా బదులిచ్చింది. బీజేపీ తెలంగాణ యూనిట్ ఒక మహిళ బార్ టేబుల్‌పై డ్యాన్స్ చేస్తున్న ఏఐ చిత్రాన్ని పోస్ట్ చేసి, 'లుసియానా, ఇటలీ. సిర్కా-1970ం' అని క్యాప్షన్ ఇచ్చింది. ఇది సోనియా గాంధీ జన్మస్థలం కావడంతో ఆమెను ఉద్దేశించే ఈ పోస్ట్ పెట్టారని స్పష్టమైంది. బీజేపీ గుజరాత్ యూనిట్ మరో అడుగు ముందుకేసి, ఓ సీనియర్ కాంగ్రెస్ నేత పొట్టి దుస్తుల్లో, చేతిలో మద్యం గ్లాస్‌తో విదేశీయుల మధ్య ఉన్నట్టుగా చిత్రాన్ని పోస్ట్ చేసింది. అయితే, తీవ్ర విమర్శలు రావడంతో ఆ చిత్రాన్ని తర్వాత తొలగించింది. బీజేపీ కేరళ యూనిట్ కూడా ఇదే తరహా చిత్రాలను షేర్ చేసింది.
వాస్తవానికి ఈ ట్రెండ్ తొలుత సాధారణ సోషల్ మీడియా ఫ్యాషన్‌గా మొదలైంది. ఏఐ టూల్స్ ఉపయోగించి గతకాలపు ఫోటోలను రూపొందించడంపై చాలామంది ఆసక్తి చూపారు. ప్రధాని నరేంద్ర మోదీ, రాహుల్ గాంధీ సహా పలువురు నేతల ఏఐ చిత్రాలు కూడా వైరల్ అయ్యాయి. శశి థరూర్ వంటి కొందరు నేతలు తమ అసలైన 80ల నాటి ఫోటోలను షేర్ చేసి ఈ ట్రెండ్‌లో పాల్గొన్నారు. అయితే, రాజకీయ పార్టీలు దీన్ని పరస్పర విమర్శలకు వాడుకోవడంతో, ఈ మీమ్ వార్ సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది.

# మళ్లీ పూర్తి రిథమ్ సాధించా..



**- భారత స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్**

శ్రీలంక టూర్ సందర్భంగా తన బౌలింగ్ వేగం, రిథమ్ పడిపోవడంపై భారత స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్ పెదవి విప్పాడు. రెండు నెలల పాటు ఆటకు పూర్తిగా దూరంగా ఉండటం వల్లే క్రీజులో ఇబ్బంది పడ్డానని, అయితే దులీప్ ట్రోఫీ ఫైనల్లో సుదీర్ఘ స్పెల్స్ వేయడం ద్వారా తిరిగి పాత లయను అందుకున్నానని తెలిపాడు. శ్రీలంకతో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌లో సిరాజ్ సాధారణంగా వేసే 140 కిలోమీటర్ల వేగానికి బదులు కేవలం 120ల వేగంతోనే బంతులు విసిరాడు. నాలుగు ఇన్నింగ్స్‌లలో కలిపి 44 ఓవర్లు వేసినప్పటికీ బ్యాటర్లను ఏమాత్రం ఇబ్బంది పెట్టలేకపోయాడు. దీనిపై దులీప్ ట్రోఫీ ఫైనల్ అనంతరం సిరాజ్ మాట్లాడుతూ, "రెండు నెలల సుదీర్ఘ బ్రేక్ తర్వాత నేరుగా మ్యాచ్‌లోకి అడుగుపెట్టడంతో నా రిథమ్ దెబ్బతింది. నేను పూర్తిగా రిథమ్‌పై ఆధారపడే బౌలర్‌ని. శరీర కదలికలు సమన్వయంలో లేకపోతే క్రీజులో వేగం చూపించలేను. నా రన్‌అప్‌లో కొన్ని అడుగులు చిన్నవిగా, మరికొన్ని పెద్దవిగా పడటంతో ఫ్లో మిస్సయి పేస్ తగ్గింది" అని వివరించాడు. జూన్ 8న అఫ్గానిస్తాన్‌తో జరిగిన ఏకైక టెస్ట్ ముగిసిన తర్వాత రెండు నెలల విశ్రాంతి తీసుకుని ఆగస్టు 7న శ్రీలంక పర్యటనకు సిరాజ్ వెళ్లాడు. అయితే చేపాక్‌లో ఈస్ట్ జోన్‌తో జరిగిన ఫైనల్లో సౌత్ జోన్ తరఫున 41 ఓవర్ల పాటు బౌలింగ్ చేయడం ద్వారా రాబోయే కఠినమైన సీజన్‌కు తన శరీరం పూర్తిగా సిద్ధమైందని సిరాజ్ భావిస్తున్నాడు. "ఇక్కడ అంతా దారికొచ్చింది, దాంతో సహజంగానే పేస్ పెరిగింది. కొలంబో టెస్ట్ తర్వాత కేవలం వారం రోజుల్లోనే చెన్నైకి వచ్చి భానుడి ప్రతాపంలో బౌలింగ్ చేయడం చాలా కష్టమనిపించింది. కానీ దేశానికి ఆడుతున్నప్పుడు ఎలాంటి సాకులు చెప్పకూడదు. మొదటి ఇన్నింగ్స్‌లో వికెట్లు రాకపోయినా, పడిన కష్టం అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో తప్పక ఫలితాన్ని ఇస్తుంది. నా పదేళ్ల కెరీర్‌లో ఎప్పుడూ రెండు నెలల బ్రేక్ తీసుకోలేదు. నా శరీరం ఎక్కువ ఓవర్లు వేస్తేనే మెరుగ్గా స్పందిస్తుంది" అని అన్నాడు. ఈ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ప్రత్యర్థి ఈస్ట్ జోన్ తరఫున ఆడిన తన పాత భాగస్వామి మహమ్మద్ షమీతో సిరాజ్ కాసేపు మాట్లాడాడు. ఈ సంభాషణ గురించి షమీ స్పందిస్తూ, "మొదటి ఇన్నింగ్స్‌లో సిరాజ్ తన సహజమైన రిథమ్ కోసం ఇబ్బంది పడ్డాడు. మళ్లీ ఫామ్‌లోకి రావాలంటే నీ సహజమైన బలాలపై మాత్రమే దృష్టి పెట్టాలని అతడికి గుర్తుచేశాను. రన్‌అప్, రిథమ్ సరిగ్గా కుదిరితే లైన్ అండ్ లెంగ్త్ ఆటోమేటిక్‌గా సెట్ అవుతాయి" అని తెలిపాడు. సీనియర్ బౌలర్ ఇచ్చిన సలహాలు సిరాజ్ రెండో ఇన్నింగ్స్‌లో మెరుగ్గా బౌలింగ్ చేయడానికి తోడ్పడ్డాయి. పూర్తి ఫిట్‌నెస్‌తో పాటు రన్‌అప్ గాడిన పడటంతో రాబోయే న్యూజిలాండ్ సిరీస్‌లో సిరాజ్ మునుపటి వాడివేడి బంతులతో చెలరేగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రజెంట్ సిరాజ్.. ఎక్కువగా అంతర్జాతీయ టెస్టులు మాత్రమే ఆడుతున్నాడు.

## రంజీ ట్రోఫీ షెడ్యూల్ మార్పులపై
# గవాస్కర్ ఆగ్రహం



భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) రూపొందించిన దేశవాళీ షెడ్యూల్‌పై టీమ్ ఇండియా దిగ్గజ మాజీ సారథి సునీల్ గవాస్కర్ తీవ్రస్థాయిలో మండిపడ్డాడు. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన రెడ్ బాల్ టోర్నీ రంజీ ట్రోఫీని బోర్డు చిన్నచూపు చూస్తోందని విమర్శించాడు. ప్రస్తుత క్యాలెండర్ ప్రకారం రంజీ ట్రోఫీని రెండు దశలుగా విభజించి, వాటి మధ్యలో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ, విజయ్ హజారే ట్రోఫీలను నిర్వహించాలని బీసీసీఐ నిర్ణయించింది. ఈ షెడ్యూలింగ్ గందరగోళంపై స్పోర్ట్‌స్టార్ కాలమ్‌లో గవాస్కర్ స్పందిస్తూ, "ఒక వైట్ బాల్ టోర్నమెంట్ కోసం రెడ్ బాల్ టోర్నమెంట్‌ను మధ్యలోనే ఎలా ఆపేస్తారు? ఇది ఆటగాళ్ల రిథమ్, మొమెంటమ్‌ను పూర్తిగా నాశనం చేస్తుంది" అని ఆవేదన చెందాడు. సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 ట్రోఫీని సెప్టెంబర్‌లోనే నిర్వహించవచ్చుని, కానీ ఐపీఎల్ వేలానికి సమీపంలో ఉండాలనే ఉద్దేశంతోనే బీసీసీఐ ఇలా చేస్తోందని గవాస్కర్ విమర్శించాడు. "రంజీ ట్రోఫీ తరహాలోనే సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీని కూడా క్వార్టర్ ఫైనల్ వరకు ఆడి, కొద్ది వారాల విరామం తర్వాత సెమీస్, ఫైనల్స్ నిర్వహించవచ్చు కదా? అలా చేయరు. ఎందుకంటే ఈ టోర్నీ ముగిసిన వెంటనే ఐపీఎల్ వేలం జరుగుతుంది. ఒకవేళ వేలం రెండు నెలల తర్వాత జరిగినా ఫ్రాంచైజీలు ప్రతిభావంతులైన ఆటగాళ్లను మరిచిపోరు" అని అతడు తెలిపాడు. ఆట అసలు సిసలైన పునాది అయిన ఫస్ట్ క్లాస్ క్రికెట్‌ను పక్కనపెట్టి లీగ్‌లకు ప్రాధాన్యత ఇవ్వడం సరైంది కాదని తెలిపాడు. ప్రస్తుత బీసీసీఐ వ్యవస్థలో అనుభవం లేని వ్యక్తుల జోక్యం పెరగడం వల్లే ఇలాంటి తప్పుడు నిర్ణయాలు వస్తున్నాయని గవాస్కర్ విమర్శించాడు. గతంలో బోర్డులో టెక్నికల్ కమిటీ, ఫిక్చర్స్ కమిటీ ఉండేవని గుర్తుచేశాడు. "గతంలో మాజీ ఆటగాళ్లు, సీనియర్ అంపైర్లు, అనుభవజ్ఞులైన నిర్వాహకులు ఆ కమిటీల్లో సభ్యులుగా ఉండి మ్యాచ్‌ల నిర్వహణ సజావుగా సాగేలా చూసేవారు. అలాంటి అనుభవజ్ఞుల సేవలను మళ్లీ వినియోగిఁచుకోవాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత భారత క్రికెట్ వ్యవస్థ కాస్త దారితప్పింది, సరైన నిపుణుల సలహాలతో దాన్ని సరిచేయాలి" అని సూచించాడు. టెస్ట్ క్రికెట్‌కు ఆటగాళ్లను అందించే రంజీ ట్రోఫీ ప్రాధాన్యత ఏమాత్రం తగ్గకుండా చూడాలని, షెడ్యూలింగ్‌లో నిలకడ లేకపోతే యువ క్రికెటర్ల ఎదుగుదలపై తీవ్ర ప్రభావం పడుతుందని గావస్కర్ అభిప్రాయపడ్డాడు.

# బ్యాటింగ్ లైనప్‌పై టీమిండియాకు తలనొప్పే

**సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఏబీ డివిలియర్స్**




అఫ్గానిస్థాన్‌తో మూడు టీ20ల సిరీస్‌లో బ్యాటింగ్ లైనప్‌ను ఎంచుకోవడం టీమిండియాకు తలనొప్పేనని సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఏబీ డివిలియర్స్ అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా తిలక్ వర్మను ఏ స్థానంలో ఆడిస్తారని, అతని ఎంపిక సవాల్‌గా మారుతుందని తెలిపాడు. వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్‌లతో కూడిన భారత బ్యాటింగ్ లైనప్‌లో తిలక్ వర్మ బ్యాటింగ్ స్థానంపై సందేహాలు నెలకొన్నాయని డివిలియర్స్ చెప్పుకొచ్చాడు. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని భారత టీ20 జట్టు.. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనల్లో ఘోర పరాజయాలను చవిచూసింది. ఆరు మ్యాచ్‌ల్లో చిత్తయ్యింది. ఆ తర్వాత జింబాబ్వే పర్యటనలో 3-0తో సిరీస్‌ను గెలుచుకుంది. సెప్టెంబర్ 13 నుంచి సొంతగడ్డపై అఫ్గానిస్థాన్‌తో మూడు టీ20ల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ అనంతరం జపాన్‌తో చారిత్రాత్మక టీ20తో పాటు అక్కడే జరిగే ఆసియా గేమ్స్ 2026లో పాల్గొననుంది. టీమిండియా కాంబినేషన్ గురించి తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన డివిలియర్స్.. తిలక్ వర్మ బ్యాటింగ్ స్థానంపై సందేహం వ్యక్తం చేశాడు. 'బ్యాటర్లను ఎంపిక చేయడంలో కచ్చితంగా కొన్ని సమస్యలు ఉంటాయి. జట్టులో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్, సంజూ శాంసన్, వైభవ్ సూర్యవంశీ, తిలక్ వర్మ ఉన్నారు. ఇక్కడే టీమ్ కాంబినేషన్ ఎంచుకోవడం కొంచెం కష్టం అవుతుంది.

తిలక్ వర్మ ఏ స్థానంలో బ్యాటింగ్ చేస్తాడు? ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 తర్వాత తిలక్ వర్మ 10 ఇన్నింగ్స్‌ల్లో 159.36 స్ట్రైక్‌రేట్‌తో 255 పరుగులు చేశాడు. అయితే అతను కేవలం మూడు సార్లు మాత్రమే 50 పరుగుల మార్కును దాటాడు. ఇది అతని బ్యాటింగ్‌లోని నిలకడలేనితనాన్ని సూచిస్తుంది. ఇది చాలా బలమైన జట్టు అనడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ సరైన సమతుల్యతను సాధించడం కష్టం. ఇది టీ20 మ్యాచ్ కాబట్టి, వారు జట్టులోని చిన్న మార్పులు చేసి ఆడవ చ్చు. ఆటగాళ్ల పాత్రలు వేర్వేరుగా ఉన్నప్పటికీ.. అఫ్గాని స్థాన్ వంటి ప్రమాదకరమైన జట్టును ఎదుర్కోబోతు న్నందుకు ప్రతీ ఆటగాడి బాధ్యతను గుర్తు చేయడం చాలా కీలకం.'అని డివిలియర్స్ అభిప్రాయపడ్డాడు.

# ఫైనల్లో సబలెంకా, రిబకినా

- సెమీస్‌లో ఓడిన అమెరికా అమ్మాయిలు
- యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ 2026



**న్యూయార్క్ (యుఎస్ఏ):** యుఎస్ ఓపెన్‌లో బెలారస్ భామ తిరుగులేని జోరు కొనసాగుతుంది. శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో వరుస సెట్లలో విజయం సాధించిన అరినా సబలెంకా మహిళల సింగిల్స్‌లో వరుసగా నాల్గో సారి టైటిల్ పోరుకు చేరుకుంది. 7-5, 6-2తో అమెరికా అమ్మాయి, మూడో సీడ్ జెస్సికా పెగులాపై టాప్ సీడ్ అరినా సబలెంకా గెలుపొందింది. న్యూయార్క్‌లో మరోసారి జెస్సికా పెగులాను చిత్తు చేసిన సబలెంకా.. ఇక్కడ వరుసగా 19వ విజయం నమోదు చేసింది. ఏడు ఏస్‌లు, మూడు బ్రేక్ పాయింట్లతో మెరిసిన అరినా సబలెంకా.. జెస్సికా పెగులాపై ఏకపక్ష విజయం సాధించింది. తొలి సెట్లో సర్వ్ నిలుపుకున్న జెస్సికా పెగులా.. సబలెంకాకు గట్టి పోటీ ఇచ్చే ప్రయత్నం చేసింది. కానీ 5-5తో స్కోరు సమంగా ఉన్న వేళ వరుసగా రెండు గేములు గెలుపొంది సబలెంకా తొలి సెట్‌ను ఖాతాలో వేసుకుంది. రెండో సెట్లో పెగులా డీలా పడిగా.. సబలెంకా దూకుడు పెంచింది. పాయింట్ల పరంగా 65-54తో సబలెంకా పైచేయి సాధించింది. గేముల పరంగా 13-7తో పెగులాను చిత్తు చేసింది. హార్డ్‌కోర్ట్ క్వీన్‌గా దూసుకెళ్తున్న సబలెంకా యుఎస్ ఓపెన్‌లో ఐదో గ్రాండ్‌స్లామ్ టైటిల్‌పై కన్నేసింది. ఈ ఏడాది ఆశించిన ప్రదర్శన చేయని సబలెంకా.. 99 వారాల తర్వాత వరల్డ్ నం.1 ర్యాంక్ చేజార్చుకునే ప్రమాదంలో పడింది.కానీ, శనివారం నాటి మహిళల సింగిల్స్ ఫైనల్లో విజయం సాధిస్తే టైటిల్‌తో పాటు వరల్డ్‌నం.1 ర్యాంక్ సబలెంకా సొంతం కానుంది.మహిళల సింగిల్స్‌లో మరో సెమీఫైనల్లో అమెరికా స్టార్ క్రీడాకారిణి కొకొ గాఫ్‌పై కజకిస్తాన్ అమ్మాయి ఎలెనా రిబకినా విజయం సాధించింది. మూడు సెట్ల పాటు ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో నాల్గో సీడ్ కొకొ గాఫ్‌పై రెండో సీడ్ ఎలెనా రిబకినా 3-6, 6-4, 6-4తో గెలుపొందింది. ఎలెనా రిబకినా ఐదు ఏస్‌లు, నాలుగు బ్రేక్ పాయింట్లతో మెరువగా.. కొకొ గాఫ్ నాలుగు ఏస్‌లు, మూడు బ్రేక్ పాయింట్లు సాధించింది. పాయింట్ల పరంగా 88-82తో రిబకినా, గాఫ్ హోరాహోరీగా పోటీపడ్డారు. రిబకినా 15 గేములు నెగ్గగా, కొకొ గాఫ్ 14 గేమ్‌లతో గట్టి పోటీ ఇచ్చింది. తొలి సెట్లో విజయంతో కొకొ గాఫ్ ముందంజ వేసినా.. వరుసగా రెండు సెట్లలో పైచేయి సాధించిన ఎలెనా రిబకినా టైటిల్ పోరుకు చేరుకుంది. **ఫైనల్‌కు చేరేదెవరో** పురుషుల సింగిల్స్‌లో ఫైనల్స్ రేసు రసవత్తరంగా మారింది. తొలి సెమీఫైనల్లో టాప్ సీడ్, జర్మనీ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్‌తో రష్యా ఆటగాడు కరెన్ కచనోవ్ తలపడనున్నాడు. భీకర ఫామ్‌లో ఉన్న జ్వెరెవ్‌ను ఢీకొట్టడం కరెన్‌కు అంత సులువు కాదు. మరో సెమీఫైనల్లో అమెరికా ఆటగాళ్లు ఫ్రాన్సెస్ తియాఫో, బెన్ షెల్టన్ పోటీపడుతున్నారు. బెన్ షెల్టన్ క్వార్టర్‌ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ కార్లోస్ అల్కరాస్‌కు షాక్ ఇచ్చి అందరి దృష్టిని ఆకర్షించాడు. నేడు సహచర ఆటగాడు ఫ్రాన్సెస్‌తో సెమీఫైనల్లో షెల్టన్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతున్నాడు.




# ఫైనల్లో యువ భారత్

**- మెన్స్ జూనియర్ హాకీ ఆసియా కప్**

**మోకి (చైనా) :** 2026 జూనియర్ మెన్స్ హాకీ ఆసియా కప్‌లో టీమ్ ఇండియా ఫైనల్లోకి ప్రవేశించింది. శుక్రవారం చైనాలోని మోకిలో జరిగిన తొలి సెమీఫైనల్లో మలేషియాపై భారత్ 3-1తో ఘన విజయం సాధించింది. కెప్టెన్ అన్మోల్: ఎక్కా రెండు గోల్స్ నమోదు చేయగా, సుఖ్విందర్ సింగ్ ఓ గోల్ కొట్టాడు. మలేషియాకు రాహుల్ ఊరట గోల్ అందించాడు. రెండో సెమీఫైనల్లో పాకిస్తాన్, దక్షిణ కొరియా తలపడనుండగా.. విజేతతో భారత్ టైటిల్ వేట సాగించనుంది.

# ఆసియా కప్ ఫైనల్లోకి దూసుకెళ్లిన భారత్..



**హైదరాబాద్ :** మహిళల ఆసియా కప్ 2026లో భారత జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లింది. దుబాయ్ వేదికగా జరిగిన సెమీ ఫైనల్‌లో బంగ్లాదేశ్‌పై 40 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఓపెనర్ షఫాలీ వర్మ (64) అద్భుత హాఫ్ సెంచరీతో చెలరేగగా, ఆల్‌రౌండర్ దీప్తి శర్మ బ్యాటింగ్, బౌలింగ్‌లో రాణించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. 150 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్‌ను భారత బౌలర్లు సమర్థంగా కట్టడి చేశారు. ఆది నుంచి క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ ఒత్తిడి పెంచారు. భారత బౌలర్ల ధాటికి బంగ్లా బ్యాటర్లు ఎవరూ క్రీజులో నిలదొక్కుకోలేకపోయారు. షోర్నా అక్తర్ (22లి) టాప్ స్కోరర్‌గా నిలిచింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ 3 వికెట్లతో బంగ్లా పతనాన్ని శాసించగా, నందని శర్మ రెండు వికెట్లు పడగొట్టింది. దీంతో బంగ్లాదేశ్ జట్టు 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 109 పరుగులు మాత్రమే చేయగలిగింది. అంతకుముందు, ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన బంగ్లాదేశ్ ఫీల్డింగ్ ఎంచుకోవడంతో భారత్ తొలుత బ్యాటింగ్ చేసింది. ఆరంభంలోనే స్మృతి మంధాన (2) వికెట్‌ను కోల్పోయినా, షఫాలీ వర్మ తనదైన శైలిలో బంగ్లా బౌలర్లపై ఎదురుదాడికి దిగింది. కేవలం 40 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో 64 పరుగులు చేసి భారీ స్కోరుకు బాటలు వేసింది. ఆమెకు జతగా ప్రతిక రావల్ (20) రాణించింది. చివర్లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (24లి), రిచా ఘోష్ (21), దీప్తి శర్మ (13) వేగంగా పరుగులు చేయడంతో భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 149 పరుగుల మంచి స్కోరును నమోదు చేసింది. రేపు (సెప్టెంబరు 11) జరిగే రెండో సెమీఫైనల్లో పాకిస్థాన్, శ్రీలంక తలపడనున్నాయి. ఈ మ్యాచ్ విజేతతో ఆదివారం జరిగే ఫైనల్లో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది.

# తెలంగాణ బిడ్డగా పుట్టడం వల్ల
## నాకు వచ్చిన ప్రయోజనం ఏమీ లేదు: ఉదయభాను

ప్రముఖ యాంకర్, నటి ఉదయభాను టాలీవుడ్ పరిశ్రమలో తన ప్రస్తుత పరిస్థితిపై భావోద్వేగ వ్యాఖ్యలు చేశారు. ఒక ప్రముఖ మీడియా ఛానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే తనకు పరిశ్రమలో ఆఫర్లు తగ్గిపోయి, క్రమంగా అవకాశాలు లేకుండా పోయాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో తెలంగాణ నేపథ్యం ఉన్న కథలు, సినిమాలు ఎక్కువగా వస్తున్నా... కేవలం ప్రాంతీయ నేపథ్యం ఉన్నంత మాత్రాన అవకాశాలు వచ్చేయవని ఆమె స్పష్టం చేశారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడకముందే తాను బుల్లితెరపై అత్యధిక షోలు, ఎన్నో ఈవెంట్లు చేశానని ఉదయభాను గుర్తుచేశారు. అయితే రాష్ట్రం ఏర్పడిన తర్వాత స్థానిక నటిగా తనకు ఎలాంటి అడ్వాంటేజ్ లభించలేదని, చివరికి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా తనను హోస్ట్‌గా పిలవలేదని వాపోయారు. తెలంగాణ బిడ్డగా పుట్టడం వల్ల తనకు వచ్చిన ప్రయోజనం సున్నా అని ఆమె అభివర్ణించారు.దేవుడు ఇచ్చిన ప్రతిభతోనే పరిశ్రమలో తనని తాను నిలబెట్టుకున్నానని, సినిమాల్లో కొన్ని అవకాశాలు వచ్చినా సరైన కథలు లేకపోవడం వల్లే తాను నిరాకరించానని తెలిపారు. సీనియర్ హీరో రాజశేఖర్ సినిమాలో సాంగ్ తర్వాత తనకు అనేక ఆఫర్లు వచ్చినప్పటికీ, కొన్ని వ్యక్తిగత హద్దులు, నిబంధనలు పెట్టుకోవడం వల్ల వాటిని అంగీకరించలేదని వివరించారు. ప్రస్తుతం తాను సినీ నిర్మాణ రంగానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నానని, కొత్త ప్రతిభను ప్రోత్సహించడమే తన ప్రధాన లక్ష్యమని చెప్పారు. అయితే నటనకు మాత్రం స్వస్తి చెప్పలేదని, ఇంప్రెస్ చేసే మంచి కథలు వస్తే కచ్చితంగా నటిస్తానని ఉదయభాను స్పష్టం చేశారు.






# ఇంటెన్స్ లవ్ స్టోరీ, పీరియడ్ ఫిలింస్ చేయాలని ఉంది
## : రకుల్ ప్రీత్ సింగ్

తెలుగుతో పాటు బాలీవుడ్‌లో విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ దూసుకుపోతున్న ప్రముఖ నటి రకుల్ ప్రీత్ సింగ్, తాజాగా తన కెరీర్ ఆకాంక్షలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన సినీ ప్రయాణంలో ఇప్పటివరకు పూర్తి స్థాయి, హృదయాలను హత్తుకునే ఇంటెన్స్ లవ్ స్టోరీలో నటించలేదని, అలాంటి ఎమోషనల్ రొమాంటిక్ డ్రామాలో నటించాలనే బలమైన కోరిక ఉందని వెల్లడించారు. అలాగే చారిత్రాత్మక నేపథ్యం ఉన్న పీరియడ్ డ్రామాలు లేదా హర్రర్ జోనర్‌లలో ఇప్పటివరకు భాగం కాలేదని, ఆ జోనర్లలో కూడా విభిన్నమైన ప్రయోగాలు చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు చేసిన పాత్రలకు భిన్నంగా, నటిగా తనలోని సామర్థ్యాన్ని సవాల్ చేసే స్క్రిప్ట్‌లను ఎంచుకోవడమే ఇకపై తన ప్రాధాన్యత అని ఆమె స్పష్టం చేశారు.

ఇకపై సినిమాల విషయంలో బిగ్ బ్యానర్ లేదా జానర్ ప్రాధాన్యత కంటే, తను పోషించే పాత్రకు ఎంతవరకు ప్రాధాన్యం ఉందనేది ముఖ్యమని రకుల్ తెలిపారు. కేవలం తెరపై కనిపించడం మాత్రమే కాకుండా, నటిగా తనను మానసికంగా ఉత్తేజపరిచే మరియు కొత్తదనంతో కూడిన సవాలుతో కూడిన పాత్రలనే అంగీకరిస్తానని ఆమె స్పష్టంచేశారు.ప్రముఖ దర్శకుడు నితీశ్ తివారీ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణం'లో రకుల్ శూర్పణఖ పాత్రలో కనిపిస్తున్నారు. రణ్‌బీర్ కపూర్ (రాముడు), సాయి పల్లవి (సీత), యష్ (రావణుడు), కాజల్ అగర్వాల్ (మండోదరి) ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మోస్ట్ అవైటెడ్ చిత్రం మొదటి భాగం నవంబర్ 6న అంతర్జాతీయంగా విడుదల కానుంది

# విజయాలు చాలా చూశా..
## కానీ 'ఇరుముడి' నాకు ప్రత్యేక గౌరవాన్ని తెచ్చిపెట్టింది: రవితేజ



మాస్ మహారాజా రవితేజ నటించిన తాజా చిత్రం 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని సాధించింది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం హైదరాబాద్‌లో 'జనరేషనల్ బ్లాక్‌బస్టర్ సెలబ్రేషన్స్' పేరుతో విజయోత్సవ వేడుకను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో రవితేజ మాట్లాడుతూ, ఈ చిత్రం తనకు ఒక నటుడిగా ఎంతో గౌరవాన్ని తెచ్చిపెట్టిందని భావోద్వేగంగా వ్యాఖ్యానించారు.
ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ.. "నా సినీ ప్రయాణంలో ఎన్నో విజయాలు, పరాజయాలు చూశాను. కానీ ఒక కళాకారుడిగా సమాజంలో నాకు లభించిన గౌరవానికి 'ఇరుముడి' ప్రత్యేక కారణమైంది. బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించడం ఒక ఎత్తయితే, నటుడిగా ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని, అపారమైన గౌరవాన్ని సంపాదించుకోవడం మరో ఎత్తు. ఈ సినిమా నాకు ఆ అనుభూతిని ఇచ్చింది. డిస్ట్రిబ్యూటర్ల ముఖాల్లో కనిపించిన సంతృప్తి నాలో రెట్టింపు ఉత్సాహాన్ని నింపింది" అని అన్నారు.ఈ ఘనతకు అసలైన కారణం దర్శకుడు శివ నిర్వాణ అని రవితేజ ప్రశంసించారు. "సినిమాను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ఆయన పడిన శ్రమ వర్ణనాతీతం. రాత్రింబవళ్లు తేడా లేకుండా పనిచేస్తూ మమ్మల్ని నడిపించారు. నా కెరీర్‌లో ఇంతగా నైట్ షూటింగుల్లో పాల్గొనడం ఇదే తొలిసారి. జీవీ ప్రకాష్ కుమార్ అందించిన సంగీతం సినిమాకు ఆత్మలా నిలిచింది" అని కొనియాడారు. ఈ విజయోత్సవ వేడుకకు ప్రముఖ దర్శకులు అనిల్ రావిపూడి, గోపీచంద్ మలినేని, బుచ్చిబాబు సానా ముఖ్య అతిథులుగా హాజరై చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు.మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నిర్మించిన ఈ డివోషనల్ అండ్ ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటించారు. సాయికుమార్, చిన్నారి నక్షత్ర కీలక పాత్రల్లో అద్భుతమైన నటనతో మెప్పించారు. ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణతో థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శించబడుతోంది.

# నాలుగు నెలలు ఉండగానే అనిల్ సందడి షురూ..!




2027 సంక్రాంతికి అనిల్ రావిపూడి 'జనవరి 12 విడుదల' సినిమాతో రాబోతున్న విషయం తెల్సిందే. ఎఫ్ 2, ఎఫ్ 3 సినిమాలు మల్టీస్టారర్‌గా తెరకెక్కించి సక్సెస్ దక్కించుకున్న అనిల్ రావిపూడి ఇప్పుడు మళ్లీ ఈ సినిమాను మల్టీస్టారర్‌గా రూపొందిస్తున్నాడు. వెంకటేష్‌తో పాటు తన మొదటి సినిమా హీరో కళ్యాణ్ రామ్‌ను ఈ సినిమాలో నటింపజేయడం వల్ల అనిల్ రావిపూడి మరోసారి సక్సెస్ ఫార్ములా వెంట నడుస్తున్నాడు. అనిల్ రావిపూడి తన ప్రతి సినిమాకు ఏదో పెద్ద హంగామా చేయకుండా, హంగులు ఆర్భాటాలు లేకుండా సింపుల్‌గా షూట్ చేస్తాడు. సినిమాను సైతం భారీ సెట్స్ లేకుండా, పెద్ద బడ్జెట్ కాకుండా సింపుల్‌గా, మీడియం రేంజ్‌లోనే తీస్తాడు. కానీ ప్రమోషన్ విషయంలో ఎక్కువ హంగామా చేస్తాడు. గత రెండు సినిమాలను అనిల్ రావిపూడి ఏ స్థాయిలో ప్రమోషన్ చేశాడో అందరికీ తెలిసిందే..

# వెంకీ-త్రివిక్రమ్ 'ఆదర్శ కుటుంబం'.. టీజర్‌కు టైమ్ ఫిక్స్!




విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో వస్తున్న 'ఆదర్శ కుటుంబం' (హౌస్ నంబర్: 47) సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా కోసం ఎదురుచూస్తున్న వారికి చిత్ర యూనిట్ ఒక అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చింది. ఈ మూవీ అధికారిక టీజర్‌ను రేపు (శనివారం) మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేయనున్నట్లు సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించింది.ఈ చిత్రంలో వెంకటేష్ సరసన 'కేజీఎఫ్' ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా, నారా రోహిత్, నివేదా పేతురాజ్, రావు రమేశ్, వెన్నెల కిషోర్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు ఎస్.ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు.గతంలో వెంకటేష్ హీరోగా నటించిన క్లాసిక్ హిట్స్ 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' చిత్రాలకు త్రివిక్రమ్ మాటలు అందించిన సంగతి తెలిసిందే. ఆ చిత్రాల్లోని సంభాషణలు, వెంకటేష్ కామెడీ టైమింగ్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మళ్లీ ఇన్నాళ్లకు వీరిద్దరి కాంబినేషన్‌లో పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ వస్తుండటంతో సినిమాపై విపరీతమైన క్రేజ్ నెలకొంది.ఈ చిత్రాన్ని గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. తాజా అప్‌డేట్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

# గ్లోబల్ స్టార్స్ కోసం వేట.
## . సౌత్ కొరియా సంస్థతో జతకట్టిన రష్మిక..

ప్రస్తుతం 'రణబాలి' చిత్రంతో బిజీగా ఉన్న రష్మిక మందన స్టార్ హీరోయిన్ రష్మిక మందన యువతకు స్ఫూర్తినిచ్చే ఓ కొత్త కార్యక్రమంతో ముందుకొచ్చారు. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కే-పాప్ గ్రూప్ బీటీఎస్ సహా ఎన్నో పాప్ గ్రూప్‌లను ప్రపంచానికి పరిచయం చేసిన దక్షిణ కొరియా వినోద సంస్థ 'హైబ్' (న్దీజు). ఈ సంస్థ భారతదేశంలో 'హైబ్ ఇండియా' పేరుతో ప్రతిభావంతుల అన్వేషణకు ఆడిషన్స్ నిర్వహిస్తోంది. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి రష్మిక మందన భాగస్వామిగా వ్యవహరిస్తున్నారు.ఈ సందర్భంగా రష్మిక మాట్లాడుతూ.. తన ప్రయాణాన్ని గుర్తుచేసుకున్నారు. "ప్రతి ప్రయాణం ఒక అవకాశంతో, ఆ మొదటి అడుగు వేయడానికి కావలసిన ధైర్యంతో మొదలవుతుంది. నా జర్నీని వెనక్కి తిరిగి చూసుకుంటే, మనపై మనం నమ్మకం ఉంచడం, కష్టపడి పనిచేయడం, ఊహించని అవకాశాలకు సరేననడం ఎంత ముఖ్యమో నాకు తెలుసు" అని ఆమె పేర్కొన్నారు. భారత్‌లో ఇలాంటి అవకాశం రావడం ఇదే మొదటిసారని రష్మిక అభిప్రాయపడ్డారు. "ప్రపంచవ్యాప్తంగా ఎందరో గొప్ప కళాకారులను తీర్చిదిద్దిన హైబ్ సంస్థ, ఇప్పుడు భారతీయ యువతలోని ప్రతిభను గుర్తించడానికి ముందుకు రావడం ఆనందంగా ఉంది. దేశంలో ఎంతోమంది అమ్మాయిలు కళాకారులుగా, పెర్ఫార్మర్‌లుగా ఎదగాలని కలలు కంటారు. వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ప్రతి ఒక్కరూ తమ కలకు ఒక అవకాశం ఇవ్వాలి" అంటూ యువతలో ఆమె స్ఫూర్తి నింపారు. హైబ్ సంస్థ బీటీఎస్‌తో పాటు టీఎక్స్‌టీ (౧ఃఒ), న్యూజీన్స్, ఇల్లిట్ వంటి ఎన్నో ప్రఖ్యాత కే-పాప్ గ్రూప్‌లను నిర్వహిస్తోంది.ఇక, సినిమాల విషయానికొస్తే.. రష్మిక ఇటీవల షాహిద్ కపూర్, కృతి సనన్‌లతో కలిసి 'కాక్‌టెయిల్ 2' చిత్రంలో కనిపించారు. ప్రస్తుతం ఆమె 'రణబాలి' అనే చిత్రంలో నటిస్తున్నారు. 1870ల కాలంలో దక్షిణ భారతదేశంలో తీవ్రమైన కరువు నెలకొన్న నేపథ్యంలో తన ప్రజలను, ప్రాంతాన్ని కాపాడుకోవడం కోసం ఓ తిరుగుబాటు యోధుడు బ్రిటిష్ కమిషనర్‌ను ఎలా ఎదుర్కొన్నాడు అనే కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కుతోంది.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701643